# విశాల భారతి

తెలుగు దినపత్రిక

18-02-2026

www.vishalabharati.com
epaper.vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ సంపుటి:4 సంచిక: 47


## బంగ్లాదేశ్ ప్రధానిగా తారిఖ్ రెహ్మాన్

- ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన బీఎన్‌పీ నేత తారిఖ్ రెహ్మాన్
- 17 ఏళ్ల లండన్ ప్రవాసం ముగించుకుని స్వదేశంలో అధికార పీఠంపైకి
- నియంతృత్వ ఛాయల నుంచి విముక్తి లభించిందన్న మద్దతుదారులు
- దేశ పునర్నిర్మాణంపై తారిఖ్ రెహ్మాన్ ప్రత్యేక దృష్టి
- పొరుగు దేశాలతో స్నేహపూర్వక బంధంపై ప్రపంచ దేశాల ఆసక్తి
- ఢాకా వీధుల్లో వెల్లువెత్తిన సంబరాలు.. కొత్త ప్రభుత్వంపై భారీ అంచనాలు



03

# ఫీల్డ్‌లోకి రాకుంటే వేటే!

అధికారుల తీరుపై తీవ్ర అసహనం

## మున్సిపల్ అధికారులపై సీఎం రేవంత్ ఫైర్

- ఉదయం నుంచే ఫీల్డ్‌లో ఉండాలని ఆదేశం
- రోడ్లు శుభ్రంగా లేకుంటే కఠిన చర్యలు
- ట్రాఫిక్ జంక్షన్లలో స్మార్ట్ పోల్స్, స్కైవాక్స్
- పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక నజర్
- అడ్వటైజింగ్ బోర్డుల ద్వారా ఆదాయం పెంపు

తెలంగాణ మున్సిపల్ శాఖ పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గళమెత్తారు. సచివాలయంలో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన అధికారుల నిర్లక్ష్యంపై నిప్పులు చెరిగారు. క్షేత్రస్థాయిలో సమస్యలు తాండవిస్తున్నా అధికారులు ఏసీ గదులకే పరిమితం కావడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై తానే స్వయంగా జోన్ల వారీగా పర్యటిస్తానని, ఎక్కడైనా రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నా, పారిశుద్ధ్యం లోపించినా బాధ్యులైన అధికారులను అక్కడికక్కడే సస్పెండ్ చేస్తానని సీఎం హెచ్చరించారు. ఈ మార్పు కేవలం కాగితాల మీద కాకుండా సామాన్య ప్రజలకు రోడ్ల మీద కనిపించాలని ఆయన తేల్చి చెప్పారు.



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మున్సిపల్ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు కేవలం ఆఫీసులకు మాత్రమే పరిమితం కాకుండా ప్రతిరోజూ ఉదయాన్నే ఫీల్డ్‌లోకి వెళ్లాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ వంటి మహానగరంతో పాటు రాష్ట్రంలోని ఇతర కార్పొరేషన్లలో పారిశుద్ధ్య వ్యవస్థను గాడిలో పెట్టాలని సూచించారు. చాలా మంది ఉన్నతాధికారులు గ్రౌండ్ లెవల్‌లో ఏం జరుగుతుందో పట్టించుకోవడం లేదని నిఘా వర్గాల నివేదికలు చెబుతున్నాయని, ఈ ధోరణి మారకపోతే కఠిన నిర్ణయాలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మధ్య సమన్వయం పెంచేలా కొత్తగా ఎన్నికైన మేయర్లు, చైర్మన్లకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు.

మిగతా 3లో..


# కేసీఆర్‌ది ఏ జాతి అంటావా?

- కేసీఆర్ కులంపై రేవంత్ చేసిన విమర్శలను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు
- తమది చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్యల పోరాట వారసత్వమని కేటీఆర్ గర్జన
- ఢిల్లీ గులాములకి తెలంగాణ ఆత్మగౌరవం గురించి మాట్లాడే హక్కు లేదని విమర్శ
- సీఎం స్థాయి వ్యక్తి వాడే భాష సంస్కారహీనంగా ఉందని మండిపాటు
- తెలంగాణ అస్తిత్వం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడిన చరిత్ర కేసీఆర్‌ది అని స్పష్టీకరణ
- అహంకారంతో కులాల మధ్య చిచ్చు పెట్టొద్దని రేవంత్ రెడ్డికి కేటీఆర్ హెచ్చరిక

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాలు ప్రస్తుతం అభివృద్ధి కంటే వ్యక్తిగత దూషణల చుట్టూ ఎక్కువగా తిరుగుతున్నాయి. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ, కేసీఆర్ ఏ జాతికి జాతిపిత అని ప్రశ్నిస్తూ ఆయన కులాన్ని ఉద్దేశించి కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కేవలం తన సామాజిక వర్గానికి మాత్రమే మేలు చేశారని, రాష్ట్రం మొత్తానికి కాదని రేవంత్ విమర్శించారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో, రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి, దీనిపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ, ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తికి కనీస సంస్కారం ఉండాలని హితవు పలికారు. కేసీఆర్ ఒక వ్యక్తి కాదు, తెలంగాణ సాధించిన ఒక గొప్ప శక్తి అని కొనియాడారు. కేసీఆర్ కులాన్ని విమర్శించడం అంటే ఆయనతో కలిసి నడిచిన కోట్లాది మంది తెలంగాణ బిడ్డలను అవమానించడమేనని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తన అహంకారంతో చరిత్రను మార్చలేరని, తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం చెక్కుచెదరనిది అని ఆయన స్పష్టం చేశారు. గత చరిత్రను గుర్తు చేస్తూ కేటీఆర్ రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. సమైక్యాంధ్ర పాలకుల వద్ద మోకరిల్లి, తెలంగాణ ఉద్యమాన్ని అణచివేయాలని చూసిన వారికి నేడు జాతి గురించి మాట్లాడే అర్హత లేదని ఎద్దేవా చేశారు. ఉద్యమ సమయంలో రేవంత్ రెడ్డి ఎక్కడ ఉన్నారో అందరికీ తెలుసని, కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి రాష్ట్రం తెస్తుంటే,

మిగతా 3లో..



## 'ఐబొమ్మ' రవికి బెయిల్

- ఐబొమ్మ అడ్మిన్‌కు షరతులతో కూడిన బెయిల్
- పాస్‌పోర్ట్ సీజ్.. దేశం విడిచి వెళ్లొద్దు
- నెట్ వాడాలంటే పోలీసుల పర్మిషన్ మస్ట్
- మొత్తం ఐదు కేసులు.. రూ. 13 కోట్ల నగదు
- బెట్టింగ్ యాడ్స్ ద్వారా భారీగా సంపాదన
- సోదరికి రూ. 90 లక్షల నగదు బదిలీ

03

# లక్కీ డ్రాలో కాంగ్రెస్ లక్

- హోరాహోరీ పోరులో లక్కీ డ్రా ద్వారా మున్సిపల్ పీఠం కైవసం
- సమాన బలాబలాల మధ్య అదృష్టం వరించడంతో చైర్మన్ పీఠం హస్తం వశం
- పాలకుర్తి కోటలో బీఆర్ఎస్‌కు చెక్ పెడుతూ కాంగ్రెస్ గెలుపు
- ఎమ్మెల్యే వైఖరి, ఝాన్సీ రెడ్డి పెత్తనంపై కేడర్‌లో తీవ్ర వ్యతిరేకత
- తన ఇలాకాలో పట్టు కోల్పోయిన మాజీ మంత్రి.. నిరాశలో గులాబీ శ్రేణులు
- పాత రాజకీయాలకు స్వస్తి పలికి మార్పు వైపు మొగ్గు చూపిన పట్టణ ఓటర్లు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తొర్రూరు మున్సిపాలిటీ రాజకీయ వేదికపై మంగళవారం జరిగిన పరిణామాలు సినిమాని తలపించాయి. రాష్ట్రవ్యాప్తంగా వాయిదా పడిన మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరగగా, అందరి దృష్టి తొర్రూరుపైనే నిలిచింది. ఇక్కడ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య హోరాహోరీ పోరు నెలకొంది. కౌన్సిలర్ల బలం, ఎక్స్‌అఫీషియో ఓట్లు అన్నీ కలిపినా ఇరుపక్షాలకు సమానంగా 16 ఓట్లు రావడంతో అధికారులు ఖంగుతిన్నారు. నిబంధనల ప్రకారం లక్కీ డ్రా తీయగా, కాంగ్రెస్ అభ్యర్థి పేరు రావడంతో ఒక్కసారిగా హస్తం శ్రేణులు జయధ్వానాలు చేశాయి. ఈ గెలుపుతో మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగిరింది. ఈ విజయం వెనుక రాజకీయ విశ్లేషణలు మాత్రం భిన్నంగా ఉన్నాయి. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ఈ పీఠాన్ని దక్కించుకున్నప్పటికీ, అది 'లక్' మీద ఆధారపడి రావడం పా



ర్టీలోని అంతర్గత సమస్యలను వేలెత్తి చూపుతోంది. ముఖ్యంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు ఆమె అత్త ఝాన్సీ రెడ్డి వైఖరిపై సొంత పార్టీ కేడర్‌లోనే తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఎన్నికల ప్రచార సమయంలోనే కార్యకర్తలు అత్తాకోడళ్ల పెత్తనాన్ని భరించలేకపోతున్నామంటూ బహిరంగంగా విమర్శలు చేశారు.

మిగతా 2లో..



# ఈ నెల 23న క్యాబినెట్

## ఈ నెల 23న మధ్యాహ్నం 3 గంటలకు తెలంగాణ క్యాబినెట్ భేటీ

- బడ్జెట్ సమావేశాల తేదీల ఖరారుపై కీలక నిర్ణయం
- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మంత్రుల మేథోమథనం
- ఈ నెల 19న ఢిల్లీలో ఏఐసీసీ ముఖ్య నేతలతో భేటీ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు తరలివెళ్లనున్న మంత్రిమండలి
- అధిష్టానంతో పాలన, పార్టీ సమన్వయంపై కీలక చర్చలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు అత్యంత ఆసక్తికరమైన మలుపు తిరుగుతోంది. పాలనలో వేగం పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు అటు హస్తిన వేదికగా, ఇటు సచివాలయం వేదికగా భారీ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఫిబ్రవరి 23వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది.

మిగతా 2లో..



## తెలంగాణ కొత్త సీఎస్‌గా జయేష్ రంజన్..?

- మార్చి 31తో ముగియనున్న ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీ కాలం
- ప్రభుత్వ నమ్మకాన్ని చూరగొన్న 1992 బ్యాచ్ సీనియర్ అధికారి జయేష్ రంజన్
- సీనియారిటీ ఉన్నప్పటికీ కేసుల ఉచ్చులో చిక్కుకున్న అర్వింద్ కుమార్
- ఫార్ములా-ఈ రేసు నిధుల మళ్లింపు వ్యవహారంతో వెనక్కి తగ్గిన అర్వింద్
- పదేళ్ల ఐటీ శాఖ అనుభవం, క్లీన్ ఇమేజ్‌తో జయేష్ రంజన్‌కు లైన్ క్లియర్
- త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నట్లు సచివాలయ టాక్

02

# భారత్‌ఫ్రాన్స్ నవ శకం

- భారత్-ఫ్రాన్స్ మధ్య ప్రత్యేక రక్షణ, సాంకేతిక భాగస్వామ్యం
- కర్ణాటకలో ఎయిర్‌బస్ H-125 హెలికాప్టర్ల తయారీ కేంద్రం ప్రారంభం
- రూ. 3.25 లక్షల కోట్ల విలువైన 114 రఫేల్ జెట్ల భారీ డీల్ వైపు అడుగులు
- ఏఐ, డిజిటల్ సైన్స్ రంగాల్లో కొత్త పరిశోధనా కేంద్రాల ఏర్పాటు
- భారత్‌కు అండగా ఉంటామని ప్రకటించిన ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్
- ఎవరెస్టు ఎత్తులో ఎగిరే హెలికాప్టర్లను భారత్ నుంచే ప్రపంచానికి ఎగుమతి చేయడం



**విశాలభారతి, జాతీయం:**

భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య దశాబ్దాల నాటి మైత్రి ఇప్పుడు సరికొత్త శిఖరాలను తాకింది. ప్రపంచ రాజకీయ పటంలో అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్న వేళ, రక్షణ, వాణిజ్యం, అత్యాధునిక సాంకేతిక రంగాల్లో కలిసి నడవాలని ప్రధాని నరేంద్ర మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ నిర్ణయించారు. ముంబయి వేదికగా జరిగిన ద్వైపాక్షిక చర్చల్లో ఇరు దేశాల మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం కుదిరింది. ఈ భేటీ కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో ఉపాధిని, స్వయం సమృద్ధిని పెంచేలా ప్రణాళికలు సిద్ధం చేయడం గమనార్హం. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా కర్ణాటకలోని వేమగల్‌లో ఏర్పాటు చేసిన ఎయిర్‌బస్ H125 హెలికాప్టర్ల తయారీ యూనిట్‌ను ఇరువురు నేతలు వర్చువల్‌గా ప్రారంభించారు. ఇది భారత పారిశ్రామిక రంగంలో ఒక మైలురాయిగా నిలవనుంది.

మిగతా 2లో..

# డిప్రెషన్‌కు చెక్



- డిప్రెషన్, వ్యాయామం ఒకదానికొకటి పెనవేసుకుపోయి ఉంటాయి
- యూనివర్సిటీ ఆఫ్ లంకాషైర్ అధ్యయనంలో ఆసక్తికర విషయాలు
- వ్యాయామం వల్ల మెదడులో బీడీఎన్ఎఫ్ విడుదల, మూడ్ మెరుగుదల
- మందులు, థెరపీతో పాటు వ్యాయామం చేరిస్తే రెట్టింపు ఫలితం
- సాధారణ నడక కంటే కాస్త కఠినమైన శ్రమతోనే అధిక ప్రయోజనం
- ఒంటరిగా కంటే నలుగురితో కలిసి చేసే వ్యాయామం మేలు

03

GENERAL news
WWW.VISHALABHARATI.COM
విశాల భారతి

# భారత్-ఫ్రాన్స్ నవ శకం

**మొదటిపేజీ తరువాయి**



కేవలం విదేశీ యంత్రాలను కొనుగోలు చేయడం మాత్రమే కాకుండా, అత్యాధునిక టెక్నాలజీని భారత్‌కు బదిలీ చేయడం ద్వారా ఇక్కడే హెలికాప్టర్లను ఉత్పత్తి చేయనున్నారు. ఈ కేంద్రం నుంచి తయారయ్యే హెలికాప్టర్లు భవిష్యత్తులో ఎవరెస్టు అంత ఎత్తులో కూడా సునాయాసంగా ఎగరగలవని, వాటిని ప్రపంచ దేశాలకు ఎగుమతి చేస్తామని మోదీ గర్వంగా ప్రకటించారు. భారత్‌కు ఫ్రాన్స్ ఒక అత్యంత నమ్మకమైన, పురాతన వ్యూహాత్మక భాగస్వామి అని ప్రధాని కొనియాడారు. రఫేల్ యుద్ధ విమానాల నుంచి శక్తివంతమైన సబ్‌మెరైన్ల వరకు రక్షణ రంగంలో ఫ్రాన్స్ అందిస్తున్న సహకారం అమోఘమని ఆయన పేర్కొన్నారు. కేవలం ఆయుధాల విక్రయదారుగా కాకుండా, సాంకేతికతను పంచుకునే మిత్రునిగా ఫ్రాన్స్ గుర్తింపు పొందింది. ముఖ్యంగా ఐరోపా కూటమితో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో, భారత్‌ఫ్రాన్స్ బంధం మరింత బలోపేతం కావడం అటు ఆర్థిక వ్యవస్థకు, ఇటు ప్రపంచ స్థిరత్వానికి వెన్నుముకగా మారుతుందని మోదీ విశ్లేషించారు.

సాంకేతిక పరిజ్ఞానంలో ప్రపంచాన్ని ఏలాలనే లక్ష్యంతో అరుదైన ఖనిజాలు, బయోటెక్నాలజీ, అడ్వాన్స్ మెటీరియల్స్ వంటి విభాగాల్లో సహకారాన్ని పెంచుకోవాలని ఇరు దేశాలు తీర్మానించాయి. ఇందులో భాగంగా హెల్త్ కేర్ కోసం ఏఐ ఆధారిత ఇండోఫ్రెంచ్ సెంటర్, డిజిటల్ సైన్స్ అండ్ టెక్నాలజీ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఇవి కేవలం భవనాలు కాదని, భావి భారత యువతకు నైపుణ్యాన్ని అందించే భవిష్యత్ నిర్మాణ వేదికలని మోదీ అభివర్ణించారు. ఏరోనాటిక్స్‌లో శిక్షణ కోసం నేషనల్ సెంటర్ ఆఫ్ అలయన్స్ ఫర్ స్కిల్లింగ్‌ను కూడా ప్రారంభించడం ద్వారా విమానయాన రంగంలో భారత్ దూసుకుపోనుంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ సైతం భారత్‌ను తమ దేశానికి అత్యంత విశ్వసనీయ భాగస్వామిగా అభివర్ణించారు. రెండు దేశాలు ప్రజాస్వామ్య విలువలను, చట్టబద్ధ పాలనను నమ్ముతాయని ఆయన స్పష్టం చేశారు. ఐదో తరం యుద్ధ విమానాల ఇంజిన్ల తయారీలోనూ, అంతరిక్ష పరిశోధనల్లోనూ భారత్‌తో భుజం భుజం కలిపి నడుస్తామని హామీ ఇచ్చారు. సాంకేతికత బదిలీ విషయంలో ఫ్రాన్స్ ఎప్పుడూ వెనకడుగు వేయదని, భారత్ కోరుకున్న విధంగానే పూర్తి సహకారం అందిస్తామని ఆయన పేర్కొనడం ఇరు దేశాల మధ్య ఉన్న పరస్పర నమ్మకానికి నిదర్శనం. ముఖ్యంగా అంతర్జాతీయ వేదికలపై ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు సంపూర్ణ మద్దతు ఉంటుందని మెక్రాన్ ప్రకటించారు. ముంబయి పర్యటనలో భాగంగా ఆయన 26/11 మృతులకు తాజ్ హోటల్ వద్ద నివాళులర్పించడం ద్వారా ఉగ్రవాద బాధితులకు తమ సంఘీభావాన్ని చాటారు. ప్రపంచవ్యాప్తంగా అస్థిరత నెలకొన్న సమయంలో, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని కాపాడుకుంటూనే భారత్, ఫ్రాన్స్ దేశాలు పటిష్టమైన కూటమిగా ఏర్పడటం అంతర్జాతీయ స్థాయిలో ప్రాధాన్యత సంతరించుకుంది. ఇది కేవలం రెండు దేశాల ప్రయోజనాల కోసమే కాకుండా, మానవాళి అభివృద్ధి కోసం చేసే కృషి అని నేతలు ఉద్ఘాటించారు.

ఈ పర్యటనలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న అంశం 114 రఫేల్ యుద్ధ విమానాల భారీ ఒప్పందం. సుమారు రూ. 3.25 లక్షల కోట్ల విలువైన ఈ డీల్ ఖరారైతే, అది భారత రక్షణ చరిత్రలోనే అతిపెద్ద ఒప్పందంగా రికార్డు సృష్టిస్తుంది. ఇది భారత వాయుసేన శక్తిని రెట్టింపు చేయడమే కాకుండా, రక్షణ రంగంలో మన స్వయం ప్రతిపత్తిని పెంచుతుంది. జూలైలో ఫ్రాన్స్‌లో జరగనున్న శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీని ఆహ్వానించడం ద్వారా, ఈ బంధాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలనే దృఢ నిశ్చయాన్ని మెక్రాన్ వ్యక్తపరిచారు.

క్లీన్ ఎనర్జీ, స్పేస్ సెక్టార్‌లలో కూడా ఇరు దేశాల భాగస్వామ్యం అద్భుతంగా సాగుతోంది. అంతర్జాతీయ సౌర కూటమి వంటి ప్రాజెక్టుల ద్వారా పర్యావరణ పరిరక్షణలో భారత్‌ఫ్రాన్స్ గ్లోబల్ లీడర్లుగా అవతరిస్తున్నాయి. భారత్‌మధ్యప్రాచ్యంఐరోపా ఆర్థిక కారిడార్ ద్వారా కొత్త వాణిజ్య మార్గాలను సృష్టించి, ఆర్థిక శ్రేయస్సును సాధించాలని సంకల్పించారు. సాంకేతికతను మానవాళి సంక్షేమం కోసం ఎలా మలచుకోవచ్చో ఈ దేశాల భాగస్వామ్యం ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తోంది. పరిశ్రమల స్థాపనతో పాటు ఆవిష్కరణలలోనూ సహకారం ఉండాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. భారతదేశంలోని అపారమైన మానవ వనరులు, ఫ్రాన్స్‌లోని అత్యాధునిక నైపుణ్యం తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకే ప్రజల మధ్య సంబంధాలను పెంపొందించడంపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. విద్యార్థులు, శాస్త్రవేత్తలు, పారిశ్రామికవేత్తల మధ్య పరస్పర మార్పిడి కార్యక్రమాల ద్వారా సామాజిక అనుబంధాన్ని బలోపేతం చేయాలని నిర్ణయించారు. మొత్తానికి, మోదీమెక్రాన్ ద్వైపాక్షిక చర్చలు భారత్ పారిశ్రామిక రూపురేఖలను మార్చేలా కనిపిస్తున్నాయి. ఒకవైపు అత్యాధునిక ఆయుధాల తయారీ, మరోవైపు కృత్రిమ మేధతో ఆరోగ్య రంగంలో విప్లవం.. ఇలా బహుముఖ వ్యూహంతో ఈ భాగస్వామ్యం సాగుతోంది. "మేక్ ఇన్ ఇండియా" నినాదం ఇప్పుడు "మేక్ ఫర్ ది వరల్డ్" గా మారుతోందని, దానికి ఫ్రాన్స్ తోడుగా నిలుస్తోందని ఈ పర్యటన స్పష్టం చేసింది. భవిష్యత్తులో ఈ రెండు దేశాల మైత్రి అంతర్జాతీయ రాజకీయాల్లో ఒక శక్తివంతమైన ధ్రువంగా ఎదగడం ఖాయంగా కనిపిస్తోంది.

# కలెక్టర్‌ను కలిసిన ఆదర్శరైతు యారం లక్ష్మిరెడ్డి

- ఆదర్శ రైతును కలెక్టర్‌కు పరిచయం చేసిన మాజీ సర్పంచ్ పోతిరెడ్డి
- ఆర్గానిక్ పంటలు ఆరోగ్యానికి మేలు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితిష్ వి.పాటేల్

**బూర్గంపాడు, విశాలభారతి:**

బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన లక్ష్మీరెడ్డి 2009 నుండి ఆదర్శ రైతుగా వ్యవసాయ రంగంలో సేంద్రియ పద్ధతిలో సిరులు కురిపిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులకు ఆదర్శంగా నిలవటం విశేషం.ఆర్గానిక్ పద్ధతిలో మిర్చి 341 రకం సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధిస్తూ సేంద్రియ వ్యవసాయానికి వన్నెతెచ్చిన వ్యక్తి. గత ఏడాది ఐటీడీఏ పీవో తన పంటలను సందర్శించి ప్రశంసించారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ మంత్రి చరవాణిలో అభినందించారు.ఈ రోజుల్లో వ్యవసాయదారులు కృత్రిమ రసాయనాలు పురుగుమందులు, ఎరువులు మొదలగు క్రిమి సింహారక రసాయనాలను విచ్చలవిడిగా వాడి అనారోగ్య బారిన పడటమే కాకుండా ఆ పంటలను వినియోగించిన ప్రజలు కూడా వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడటం చూస్తూనే ఉన్నాం. గతంలో పూర్వికులు పల్లెటూరిలో పెరట్లో వివిధ ఆకుకూరలు, కూరగాయలు పండించి ఆరోగ్యంగా జీవించే వాళ్ళని నేడు మారుతున్న జీవనశైలి,ఆహారపు అలవాట్లతో ప్రజలు ఎన్నో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని కలెక్టర్ అన్నారు. ఆదర్శ రైతు ఆర్గానిక్ పంటలను స్వయంగా రెండు రోజుల్లో సందర్శిస్తానని వచ్చేముందు మాజీ సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డికి సమాచారం తెలియజేస్తానని అన్నారు. సేంద్రీయ వ్యవసాయ పద్ధతిలో వ్యవసాయం ఆరోగ్యంతో పాటు అధిక ఆదాయం కూడా లభిస్తుందని ఆర్గానిక్ పంటలకు ఆదరణ ఎక్కువ ఉంటుందని అన్నారు. అనంతరం పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి లక్ష్మీపురం మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ఆదర్శ రైతు లక్ష్మిరెడ్డి పండించే పంటలు అధిక దిగుబడులతో పాటు అద్భుతాలు సృష్టిస్తున్నాయని అన్నారు. ఆదర్శ రైతులక్ష్మి రెడ్డి ఎంతో మంది రైతులకు ఆదర్శంగా నిలబడుతున్నారని తెలిపారు. ప్రకృతి సహజ సిద్ధంగా పండించే పంటలు అద్భుతాలు సృష్టిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు యారం లక్ష్మిరెడ్డి,లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



# లక్కీ డ్రాలో కాంగ్రెస్ లక్

**మొదటిపేజీ తరువాయి**



ఇది ఓటింగ్ శాతంపై ప్రభావం చూపిందని, అందుకే కాంగ్రెస్ ఏకపక్షంగా గెలవాల్సిన చోట డ్రా వరకు వెళ్లాల్సి వచ్చిందని రాజకీయ పండితులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఝాన్సీ రెడ్డి జోక్యంపై పార్టీలోని సీనియర్ నేతలు గుర్రుగా ఉన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కేవలం నామమాత్రంగానే ఉంటున్నారని, అసలు నిర్ణయాలన్నీ ఆమె అత్తే తీసుకుంటున్నారని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం కష్టపడిన వారికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం, కొత్తగా వచ్చిన వారికి పెద్దపీట వేయడం వంటి చర్యలు పాత కేడర్‌ను దూరం చేశాయి. ఈ అసంతృప్తిని బీఆర్ఎస్ క్యాష్ చేసుకోవాలని చూసింది. అందుకే పాలకుర్తి కోటలో బీఆర్ఎస్ బలంగా పోటీ ఇవ్వగలిగింది. అత్తాకోడళ్లు తమ పనితీరు మార్చుకోకపోతే భవిష్యత్తులో గడ్డు పరిస్థితులు తప్పవని ఈ ఫలితం హెచ్చరిస్తోంది.

మరోవైపు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఈ ఫలితం గట్టి దెబ్బే అని చెప్పాలి. తన సొంత గడ్డపై, తాను అభివృద్ధి చేసిన పట్టణంలో బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోవడం ఆయన రాజకీయ ప్రాభవాన్ని ప్రశ్నిస్తోంది. అయితే, బీఆర్ఎస్ శ్రేణులు మాత్రం డ్రాలో ఓడిపోయామే తప్ప ప్రజల మద్దతులో కాదని సర్దిచెప్పుకుంటున్నారు. అయినప్పటికీ, అధికార పార్టీ అండదండలు, ఎమ్మెల్యే చొరవతో కాంగ్రెస్ చివరి నిమిషంలో పైచేయి సాధించింది. తొర్రూరు ప్రజలు మార్పును కోరుకున్నారా లేక అధికార పార్టీ వైపు మొగ్గు చూపారా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ఈ గెలుపు ఊరటనిచ్చే అంశమే అయినప్పటికీ, బాధ్యతను కూడా పెంచింది. లక్కీ డ్రా ద్వారా దక్కిన ఈ విజయాన్ని సుస్థిరం చేసుకోవాలంటే ఆమె ప్రజల్లోకి వెళ్లాల్సి ఉంటుంది. కేవలం సోషల్ మీడియా పబ్లిసిటీకే పరిమితం కాకుండా, వార్డుల్లో ఉన్న డ్రైనేజీ, తాగునీరు, రోడ్ల సమస్యలను పట్టించుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు. అలాగే పార్టీలోని అసమ్మతిని చల్లార్చడం ఆమె ముందున్న తక్షణ కర్తవ్యం. కార్యకర్తలకు భరోసా ఇవ్వకపోతే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దీని ప్రభావం గట్టిగా పడే అవకాశం ఉంది.

తొర్రూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంగళవారం ఉదయం నుంచే పట్టణంలో ఆంక్షలు విధించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాటలు జరగడంతో వాతావరణం వేడెక్కింది. చివరకు డ్రా ద్వారా ఫలితం తేలడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. గెలిచిన అభ్యర్థిని కాంగ్రెస్ నేతలు భారీ ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ విజయం పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పట్టును మరింత బలపరిచినట్లు కనిపిస్తోంది.

అత్తాకోడళ్ల పెత్తనంపై వస్తున్న ఆరోపణలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఎలా తిప్పికొడతారన్నది ఇప్పుడు ఆసక్తికరం. ఝాన్సీ రెడ్డి జోక్యాన్ని తగ్గించుకుని, ఎమ్మెల్యే స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు. "షాడో ఎమ్మెల్యే" సంస్కృతికి స్వస్తి పలకాలని, నేరుగా ప్రజలతో మమేకం కావాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. ఈ మున్సిపల్ గెలుపు ఒక హెచ్చరికగా భావించి, పాలనలో వేగం పెంచాల్సిన అవసరం ఉంది. లేదంటే ప్రజలు ఇచ్చిన ఈ చిన్న అవకాశం కూడా చేజారిపోయే ప్రమాదం ఉంది.

మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగియడంతో ఇక పట్టణంలో అభివృద్ధి పనులు వేగవంతం కానున్నాయి. కొత్తగా ఎన్నికైన చైర్మన్, కౌన్సిలర్లు తమ వార్డులపై దృష్టి సారించనున్నారు. నిధుల విడుదల విషయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తొర్రూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని ప్రజలు ఆశిస్తున్నారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని మించి కాంగ్రెస్ చేసి చూపించాల్సి ఉంటుంది. అప్పుడే ప్రజలు కాంగ్రెస్ వైపు పూర్తిస్థాయిలో మొగ్గు చూపే అవకాశం ఉంటుంది. రాజకీయంగా ఈ ఫలితం ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్‌కు పెద్ద బూస్ట్ అని చెప్పాలి. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వంటి సీనియర్ నేతను ఆయన సొంత నియోజకవర్గంలోనే కట్టడి చేయడం రేవంత్ రెడ్డి మార్కు రాజకీయానికి నిదర్శనం. అయితే అంతర్గత కుమ్ములాటలు పార్టీని దెబ్బతీసే అవకాశం ఉండటంతో, అధిష్టానం కూడా పాలకుర్తి పరిణామాలపై దృష్టి సారించినట్లు సమాచారం. అత్తాకోడళ్ల వ్యవహారంపై హైకమాండ్ సీరియస్ గా ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. చెప్పాలంటే, తొర్రూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగిరింది కానీ, అది ఒక హెచ్చరికతో కూడిన విజయం. అదృష్టం కలిసొచ్చి గెలిచిన ఈ పీఠాన్ని కాపాడుకోవాలంటే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తన శైలిని మార్చుకోవాలి. కేడర్‌ను గౌరవిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి మంత్రాన్ని జపించాలి. అప్పుడే పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ తన ఆధిపత్యాన్ని సుస్థిరం చేసుకోగలదు. మున్సిపల్ ఎన్నికల ముగింపుతో ఇక పట్టణంలో కొత్త పాలన మొదలుకానుంది.

# తెలంగాణ కొత్త సీఎస్‌గా జయేష్ రంజన్..?

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



తెలంగాణ రాష్ట్ర పరిపాలన యంత్రాంగంలో అత్యున్నతమైన 'బాస్' కుర్చీ ఎవరిని వరించబోతుందనే ఉత్కంఠకు తెరపడుతున్నట్లు కనిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవికి సీనియర్ ఐఏఎస్ అధికారి జయేష్ రంజన్ పేరు దాదాపు ఖరారైనట్లు రాజకీయ, పాలనా వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితులు, రాజకీయ సమీకరణాలు , అధికారుల వ్యక్తిగత ట్రాక్ రికార్డులను పరిశీలిస్తే, జయేష్ రంజన్ కంటే మెరుగైన ప్రత్యామ్నాయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కనిపించడం లేదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ మార్పు తెలంగాణ సచివాలయంలో కొత్త జోష్ తీసుకువస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు పదవీ కాలం ఈ ఏడాది మార్చి 31వ తేదీతో ముగియనుంది. నిజానికి ఆయన గతేడాది ఆగస్టులోనే పదవీ విరమణ చేయాల్సి ఉన్నప్పటికీ, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరడం, బడ్జెట్ వంటి కీలక అంశాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కోరడంతో కేంద్రం ఏడు నెలల పొడిగింపును మంజూరు చేసింది. ఈ గడువు మరో కొద్ది రోజుల్లో ముగియనుండటంతో, తదుపరి సీఎస్ ఎవరన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ నేపథ్యంలోనే జయేష్ రంజన్ పేరు ప్రబలంగా వినిపిస్తోంది.

రాష్ట్ర సర్వీసులో సీనియారిటీ ప్రాతిపదికన చూస్తే జయేష్ రంజన్ కంటే ముందు కొందరు అధికారులు ఉన్న మాట వాస్తవమే. ముఖ్యంగా అర్వింద్ కుమార్ వంటి సీనియర్ల పేర్లు ఒకానొక దశలో పరిశీలనలోకి వచ్చినప్పటికీ, వారి చుట్టూ ముసురుకున్న వివాదాలు, న్యాయపరమైన చిక్కులు వారికి శాపంగా మారాయి. గత ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన కొందరు అధికారులు ఇప్పుడు విచారణలను ఎదుర్కొంటుండటంతో, ప్రభుత్వం క్లీన్ ఇమేజ్ ఉన్న జయేష్ రంజన్ వైపు మొగ్గు చూపుతోంది. పరిపాలనలో ఎటువంటి మచ్చలేని అధికారికి పగ్గాలు అప్పగించాలని సీఎం భావిస్తున్నారు.

అర్వింద్ కుమార్ విషయానికి వస్తే, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫార్ములాఈ రేసు నిర్వహణకు సంబంధించి సుమారు రూ.55 కోట్ల నిధులను నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థకు మళ్లించారనే ఆరోపణలు ఆయన అవకాశాలను పూర్తిగా దెబ్బతీశాయి. అప్పట్లో ఐటీ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ మౌఖిక ఆదేశాలతోనే ఈ నిధులు బదిలీ అయ్యాయని వార్తలు వచ్చినప్పటికీ, ఎన్నికల తర్వాత సమీకరణాలు మారిపోయాయి. ఈ వ్యవహారంలో అర్వింద్ కుమార్‌పై ప్రాసిక్యూషన్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడం, ఏసీబీ చార్జ్‌షీట్ దాఖలుకు సిద్ధమవ్వడం ఆయనను రేసు నుంచి తప్పించాయి.

మరోవైపు జయేష్ రంజన్ ప్రస్థానం అత్యంత ఆసక్తికరంగా సాగుతోంది. గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఐటీ , పరిశ్రమల శాఖల్లో కీలక పాత్ర పోషించిన ఆయన, గత ప్రభుత్వ పెద్దలకు అత్యంత సన్నిహితుడనే ముద్ర ఉండేది. అయితే రాష్ట్రంలో ప్రభుత్వం మారిన వెంటనే, సీఎం రేవంత్ రెడ్డి వేగంతో జయేష్ రంజన్ కూడా అంతే వేగంగా కలిసిపోయారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆయన ప్రాధాన్యత తగ్గవచ్చని అందరూ భావించినప్పటికీ, తన పనితీరుతో మరియు విషయ పరిజ్ఞానంతో సీఎం నమ్మకాన్ని చూరగొనడంలో ఆయన విజయం సాధించారు. ప్రస్తుతం జయేష్ రంజన్ పట్టణాభివృద్ధి శాఖ బాధ్యతలతో పాటు రాష్ట్రంలో అత్యంత కీలకమైన జీహెచ్ఎంసీ విభజన ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయడంలో , పెట్టుబడిదారులతో సమన్వయం చేసుకోవడంలో ఆయన చూపుతున్న చొరవ రేవంత్ రెడ్డికి బాగా నచ్చినట్లు సమాచారం. ముఖ్యంగా హైదరాబాద్ నగరాభివృద్ధిపై సీఎంకు ఉన్న విజన్‌ను అమలు చేయడంలో జయేష్ రంజన్ కీలకంగా మారుతున్నారు. ఈ క్రమంలోనే ఆయనకు సీఎస్ బాధ్యతలు అప్పగిస్తే పరిపాలన మరింత సులభతరం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

జయేష్ రంజన్ నేపథ్యం కూడా ఆయనకు అదనపు బలంగా మారింది. 1992 బ్యాచ్‌కు చెందిన ఆయన, దేశంలోని ప్రతిష్టాత్మక ఐఐఎం కలకత్తాలో చదువుకున్నారు. సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో టాపర్‌గా నిలిచిన ఆయనకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉంది. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడంలోనూ, ఐటీ ఎగుమతులను పెంచడంలోనూ ఆయన కృషి అమోఘం. అటు కార్పొరేట్ వర్గాలతోనూ, ఇటు ప్రభుత్వ యంత్రాంగంతోనూ సమన్వయం చేయగల సత్తా ఆయనకు ఉందని గత పదేళ్లుగా రుజువైంది. పరిపాలనలో కొనసాగింపు ఉండాలని కోరుకునే ఏ ప్రభుత్వానికైనా జయేష్ రంజన్ వంటి అనుభవం ఉన్న అధికారులు వరమే. ప్రస్తుత తరుణంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అభివృద్ధి ప్రాజెక్టుల దృష్ట్యా, అధికారుల మధ్య సమన్వయం అత్యంత ముఖ్యం. సీనియర్ అధికారులందరినీ కలుపుకుపోతూ, ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయగల శక్తి జయేష్‌కు ఉందని సచివాలయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అందుకే సీఎం కార్యాలయం కూడా ఆయన పేరునే దాదాపుగా ఖరారు చేసినట్లు తెలుస్తోంది. కేవలం సీనియారిటీ మాత్రమే కాకుండా, వివాదరహితమైన వ్యక్తిత్వం, వృత్తిపరమైన చిత్తశుద్ధి జయేష్ రంజన్‌ను ఈ రేసులో అగ్రస్థానంలో నిలబెట్టాయి. ఇతర అధికారుల పేర్లు పరిశీలనకు వచ్చినప్పటికీ, ప్రస్తుత రాజకీయ వాతావరణంలో ఎటువంటి వివాదాలకు తావులేని విధంగా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది. మార్చి నెలాఖరులో ప్రస్తుత సీఎస్ పదవీ విరమణ చేసిన వెంటనే, జయేష్ రంజన్ బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. ఈ నియామకం ద్వారా రాష్ట్ర పాలనలో కొత్త అధ్యాయం మొదలవుతుందని భావిస్తున్నారు. మొత్తానికి తెలంగాణ నూతన సీఎస్ ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరుకుంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే, ఏప్రిల్ మొదటి వారం నుంచి జయేష్ రంజన్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర యంత్రాంగం పనిచేయనుంది. రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేయడంలోనూ, సీఎం రేవంత్ రెడ్డి కలల ప్రాజెక్టులను పట్టాలెక్కించడంలోనూ ఈ మార్పు అత్యంత కీలకం కానుంది.

# ఈ నెల 23న క్యాబినెట్

**మొదటిపేజీ తరువాయి**

ఈ సమావేశం కేవలం సాధారణ భేటీ కాదని, రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే కీలక మలుపు అని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రతిబింబించే బడ్జెట్ సమావేశాల నిర్వహణపై ఈ భేటీలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల మధ్య సమతుల్యతను సాధిస్తూ ప్రజల ముందుకు ఎలా వెళ్లాలనే అంశంపై కేబినెట్ సుదీర్ఘంగా చర్చించే అవకాశం ఉంది. ఈ కేబినెట్ భేటీకి ముందే, అంటే ఈ నెల 19వ తేదీన తెలంగాణ రాజకీయాల్లో ఒక అరుదైన ఘట్టం చోటు చేసుకోనుంది. సాధారణంగా ముఖ్యమంత్రి లేదా పార్టీ అధ్యక్షుడు మాత్రమే ఢిల్లీ వెళ్లి అధిష్టానంతో భేటీ అవుతుంటారు. కానీ, ఈసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర కేబినెట్ మొత్తం ఢిల్లీ బాట పట్టడం చర్చనీయాంశంగా మారింది. ఏఐసీసీ ప్రధాన కార్యాలయమైన ఇందిరా భవన్ వేదికగా ఉదయం 10 గంటలకు జరగనున్న ఈ సమావేశం రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. అధిష్టానంతో జరిగే ఈ భేటీలో రాష్ట్రంలో అమలవుతున్న ఆరు గ్యారంటీల పురోగతితో పాటు, రాబోయే రోజుల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించనున్నారు. పాలనలో ఎదురవుతున్న సవాళ్లను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి, వారి సూచనల మేరకు ముందుకు సాగాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. ఢిల్లీ భేటీ ముగిసిన వెంటనే జరిగే కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల అంశం ప్రధాన అజెండాగా మారనుంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు, గ్రామాల్లో కీలకమైన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ ఎన్నికలను నిర్వహించి, క్షేత్రస్థాయిలో పట్టు సాధించాలని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తోంది. వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ఖరారు వంటి సాంకేతిక అంశాలపై కేబినెట్ ఒక స్పష్టతకు వచ్చే అవకాశం ఉంది. ఈ ఎన్నికల ఫలితాలు ప్రభుత్వంపై ప్రజలకున్న అభిప్రాయాన్ని వెల్లడిస్తాయి కాబట్టి, ఎక్కడా తడబాటు లేకుండా వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు.



రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే దిశగా బడ్జెట్ సమావేశాల నిర్వహణపై మంత్రులు లోతుగా చర్చించనున్నారు. ప్రభుత్వం ప్రకటించిన భారీ సంక్షేమ పథకాలకు నిధుల సమీకరణ ఎలా ఉండాలి, గత ప్రభుత్వ బకాయిల చెల్లింపులు ఎలా పూర్తి చేయాలనే అంశాలపై ఆర్థిక శాఖ ఇప్పటికే కసరత్తు చేస్తోంది. ఈ కసరత్తును కేబినెట్ ఆమోదించి, అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు ముహూర్తం ఖరారు చేయనుంది. యువతకు ఉద్యోగ కల్పన, రైతు భరోసా అమలు వంటి కీలక హామీలకు బడ్జెట్‌లో ఏ మేరకు కేటాయింపులు ఉంటాయనేది ఇప్పుడు సామాన్య ప్రజల్లోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రభుత్వ ప్రతిష్టను పెంచేలా బడ్జెట్ రూపకల్పన ఉండాలని రేవంత్ రెడ్డి మంత్రులకు దిశానిర్దేశం చేయనున్నారు.

మరోవైపు, ఢిల్లీ భేటీలో పార్టీ అంతర్గత వ్యవహారాలు కూడా చర్చకు రానున్నాయి. రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల భర్తీ, పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వంలో కల్పించాల్సిన ప్రాధాన్యతపై అధిష్టానం దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది. కేబినెట్ మొత్తం ఢిల్లీకి వెళ్లడం ద్వారా ఐక్యతను చాటడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు మరియు ప్రాజెక్టుల విషయంలో ఒత్తిడి పెంచాలని కూడా ఆలోచిస్తున్నారు. విభజన చట్టంలోని పెండింగ్ అంశాలపై కేంద్ర మంత్రులను కలిసి వినతులు సమర్పించే అవకాశం కూడా లేకపోలేదు. ఈ పర్యటన ద్వారా తెలంగాణలో కాంగ్రెస్ బలం ఏంటో జాతీయ స్థాయిలో చాటి చెప్పాలని రేవంత్ రెడ్డి పక్కా ప్లాన్‌తో ఉన్నట్లు కనిపిస్తోంది. పాలనలో నవకల్పనలు తీసుకురావాలని భావిస్తున్న ప్రభుత్వం, కేబినెట్ భేటీలో కొన్ని కొత్త పాలసీలను కూడా ప్రకటించే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా విద్య, వైద్య రంగాల్లో మార్పులు, సాగునీటి ప్రాజెక్టుల రీడిజైనింగ్ వంటి అంశాలు చర్చకు రావచ్చు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన లోపాలను సరిదిద్దుతూ, పారదర్శకమైన పాలనను అందించడమే లక్ష్యమని ప్రజలకు సంకేతాలు పంపాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే ఈ నెల 23న జరిగే భేటీలో తీసుకునే నిర్ణయాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో వెంటనే అమలు అయ్యేలా చర్యలు తీసుకోనున్నారు. ఈ నిర్ణయాలు రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని ఏ విధంగా మారుస్తాయో వేచి చూడాలి.

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కేవలం నిధుల కేటాయింపుకే పరిమితం కాకుండా, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టే వేదికగా మార్చుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. గత కొన్ని నెలలుగా జరిగిన అభివృద్ధిని, చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు ఈ సమావేశాలను ఉపయోగించుకోనున్నారు. అలాగే శాసనసభలో చర్చించాల్సిన కీలక బిల్లుల జాబితాను కూడా ఈ కేబినెట్ భేటీలో ఖరారు చేస్తారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, ధరణి సమస్యలు వంటి సున్నితమైన అంశాలపై ప్రత్యేకంగా చర్చించి, తక్షణ పరిష్కార మార్గాలను అన్వేషించబోతున్నారు. రేవంత్ రెడ్డి తనదైన శైలిలో పాలనను పరుగులు పెట్టించాలని చూస్తున్న తరుణంలో ఈ భేటీ అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది.

ప్రస్తుత రాజకీయ పరిణామాలను గమనిస్తే, తెలంగాణలో ఎన్నికల వాతావరణం ముందే వచ్చినట్లు కనిపిస్తోంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు అంటే గ్రామ స్థాయిలో పార్టీ కేడర్‌ను యాక్టివేట్ చేయడం. ఇందుకోసం మంత్రులకు జిల్లా బాధ్యతలను అప్పగించే అవకాశం ఉంది. కేబినెట్ భేటీలో మంత్రుల పనితీరును కూడా రేవంత్ రెడ్డి సమీక్షించవచ్చు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా మంత్రులు పనిచేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన ఇప్పటికే పలుమార్లు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో, ఢిల్లీ పర్యటన ముగిసిన వెంటనే జరిగే ఈ భేటీ మంత్రులకు ఒక పరీక్షలాంటిదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. యువతకు సంబంధించి కీలకమైన మెగా డీఎస్సీ నిర్వహణ లేదా ఇతర ఉద్యోగ నోటిఫికేషన్ల క్యాలెండర్‌పై కూడా ఈ సమావేశంలో ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. నిరుద్యోగుల ఆశలను వమ్ము చేయకుండా, ఇచ్చిన హామీల మేరకు పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని సీఎం భావిస్తున్నారు. అలాగే హైదరాబాద్ నగర అభివృద్ధికి సంబంధించి మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ వంటి ప్రతిష్టాత్మక పథకాలపై నిధుల సమీకరణ గురించి చర్చించనున్నారు. మొత్తానికి ఫిబ్రవరి 23వ తేదీన జరిగే కేబినెట్ భేటీ తెలంగాణ ప్రజలందరి చూపును తనవైపు తిప్పుకుంటోంది. ఈ సమావేశం ఇచ్చే తీర్పు రాష్ట్ర అభివృద్ధికి ఏ మేరకు ఊతమిస్తుందో వేచి చూడాలి. తెలంగాణ సమాజం ఎదురుచూస్తున్న అనేక ప్రశ్నలకు ఈ నెలాఖరులోగా సమాధానాలు దొరికే అవకాశం ఉంది. అటు ఢిల్లీలో అధిష్టానం ఆశీస్సులు, ఇటు రాష్ట్రంలో కేబినెట్ నిర్ణయాలతో రేవంత్ సర్కార్ సరికొత్త జోష్‌తో ముందుకు వెళ్లేందుకు సిద్ధమైంది. ఈ రెండు కీలక ఘట్టాలు తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి తెరలేపనున్నాయి. పారదర్శకత, జవాబుదారీతనం ప్రాతిపదికన తీసుకునే ఈ నిర్ణయాలు రాష్ట్ర భవిష్యత్తును ఎలా మారుస్తాయో అన్నది ఇప్పుడు ఆసక్తికరం. రాజధాని ఢిల్లీ నుంచి హైదరాబాద్ సచివాలయం వరకు జరిగే ఈ రాజకీయ ప్రయాణం, రాష్ట్ర అభివృద్ధికి ఏ మేరకు బాటలు వేస్తుందో వేచి చూడాల్సిందే.

# ఫీల్డ్‌లోకి రాకుంటే వేటే!

**మొదటిపేజీ తరువాయి**

నగర సుందరీకరణతో పాటు ఆధునిక సాంకేతికతను జోడించడంపై రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో 'స్మార్ట్ పోల్స్' ఏర్పాటుపై సమగ్ర అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పాదచారుల ఇబ్బందులను తొలగించేందుకు పీపీపీ (ప్రైవేట్ పబ్లిక్ పార్టనర్‌షిప్) పద్ధతిలో స్కైవాక్ బ్రిడ్జిలను నిర్మించాలని సూచించారు. ఈ ప్రాజెక్టుల వల్ల ప్రజలకు సౌకర్యంతో పాటు నగరానికి కొత్త రూపు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం భవనాల నిర్మాణమే కాకుండా మౌలిక సదుపాయాల కల్పనలో వేగం పెంచాలని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలో పార్కింగ్ సమస్య నానాటికీ పెరిగిపోతుండటంపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి పరిష్కారంగా నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో అత్యాధునిక మల్టీ లెవల్ కార్ పార్కింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీనివల్ల పర్యాటకులకు, స్థానికులకు పెద్ద ఊరట లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. పట్టణ ప్రణాళికలో భాగంగా పార్కింగ్ సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ట్రాఫిక్ కష్టాలను కొంతవరకు తగ్గించవచ్చని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో ఇలాంటి మరిన్ని ప్రాజెక్టులను చేపట్టేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని కోరారు.



మున్సిపల్ శాఖకు ఆదాయం పెంచే మార్గాలపై కూడా రేవంత్ రెడ్డి కీలక సూచనలు చేశారు. నగరంలో వెలుస్తున్న అడ్వర్టైజింగ్ బోర్డుల నిర్వహణలో పారదర్శకత ఉండాలని, ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయానికి ఎవరైనా గండి కొడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అనధికారికంగా ఏర్పాటు చేసిన బోర్డులను తక్షణమే తొలగించాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం నేరుగా మున్సిపల్ అభివృద్ధి పనులకు మళ్లించేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు వివరించారు.

ప్రభుత్వ పథకాలు మరియు సామాజిక అవగాహన కార్యక్రమాల ప్రచారం కోసం అడ్వర్టైజింగ్ బోర్డులలో 10 శాతం కేటాయించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. దీనివల్ల ప్రభుత్వ కార్యక్రమాలు నేరుగా ప్రజల్లోకి వెళ్తాయని ఆయన భావిస్తున్నారు. ప్రకటనల రుసుమును ఏటా ఒకేసారి వసూలు చేసే విధానాన్ని తీసుకురావాలని, తద్వారా పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే శ్రమ తప్పుతుందని అధికారులకు సూచించారు. ప్రకటనల నియంత్రణకు పక్కా విధానాన్ని రూపొందించడం ద్వారా అవకతవకలకు అడ్డుకట్ట వేయాలని ఆయన గట్టిగా చెప్పారు.

నగరంలో వీధి దీపాల నిర్వహణపై సీఎం రేవంత్ ప్రత్యేక శ్రద్ధ చూపారు. వీధి దీపాల ఫిర్యాదులు పెరగకుండా ప్రతి స్తంభానికి ఒక 'యూనికోడ్' ఉండాలని, తద్వారా ఏ ప్రాంతంలో లైటు వెలగడం లేదో ఆన్లైన్లోనే కనిపెట్టవచ్చని సూచించారు. సాంకేతికతను వాడుకుని సమస్యలను వేగంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రాత్రి వేళల్లో నగరంలో ఎక్కడా చీకటి ఉండకూడదని, ప్రజల భద్రత దృష్ట్యా వీధి దీపాలు అత్యంత కీలకమని ఆయన గుర్తు చేశారు. స్మార్ట్ పోల్స్ ద్వారా ఇంటర్నెట్ మరియు నిఘా కెమెరాలను అనుసంధానించే అంశాన్ని కూడా పరిశీలించాలని కోరారు.

జీహెచ్ఎంసీ విభజన తర్వాత తలెత్తిన పాలనాపరమైన చిక్కుముడులను విప్పేందుకు ముఖ్యమంత్రి కొన్ని కీలక సూచనలు చేశారు. ఆస్తుల పంపకం, సిబ్బంది కేటాయింపు మరియు బాధ్యతల విషయంలో స్పష్టత ఉండాలని, దీనివల్ల పాలన కుంటుపడకూడదని పేర్కొన్నారు. అధికారుల మధ్య సమన్వయ లోపం వల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదని, సమస్యలు ఏవైనా ఉంటే తక్షణమే ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి తీసుకురావాలని సూచించారు. హైదరాబాద్ సమగ్ర అభివృద్ధికి అన్ని విభాగాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన ఉద్ఘాటించారు.

మున్సిపల్ శాఖలో పనితీరు ఆధారంగానే అధికారుల పదోన్నతులు లేదా బదిలీలు ఉంటాయని సీఎం రేవంత్ రెడ్డి పరోక్షంగా హెచ్చరించారు. పనిలో వేగం పెంచి, ప్రజల నుంచి ప్రశంసలు పొందే అధికారులకు అండగా ఉంటామని, అదే సమయంలో మొక్కుబడిగా పనిచేసే వారిని సాగనంపుతామని తేల్చి చెప్పారు. ముఖ్యంగా వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో డ్రైనేజీ వ్యవస్థలను శుద్ధి చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. ప్రతి రూపాయిని ప్రజల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని ఆయన ఆకాంక్షించారు. రాబోయే కొన్ని నెలల్లోనే పట్టణ మున్సిపల్ ముఖచిత్రం మారాలని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ సెక్రటరీ మాణిక్ రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం ఆశిస్తున్న ఫలితాలను సాధించేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని సీఎం మరోసారి గుర్తు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధుల కేటాయింపుపై కూడా సానుకూలంగా స్పందించారు.

## బంగ్లాదేశ్ ప్రధానిగా తారిఖ్ రెహ్మాన్

**విశాలభారతి, అంతర్జాతీయం:**




బంగ్లాదేశ్ రాజకీయ ముఖచిత్రం సమూలంగా మారిపోయింది. దశాబ్దాల కాలంగా సాగిన అనిశ్చితికి తెరదించుతూ, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక అధ్యక్షుడు తారిఖ్ రెహ్మాన్ మంగళవారం ఆ దేశ కొత్త ప్రధానమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఢాకాలోని బంగభవన్‌లో జరిగిన ఈ వేడుకలో అధ్యక్షుడు ఆయనతో ప్రమాణం చేయించారు. దాదాపు 17 ఏళ్ల పాటు లండన్‌లో ప్రవాస జీవితం గడిపిన తారిఖ్, విధి విసిరిన సవాళ్లను ఎదుర్కొని చివరకు దేశ పగ్గాలు చేపట్టడం ఒక చారిత్రక మలుపుగా రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. తారిఖ్ రెహ్మాన్ కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, బంగ్లాదేశ్ వ్యవస్థాపక పితామహుడు జియావుర్ రెహ్మాన్ మరియు మాజీ ప్రధాని ఖలీదా జియా వారసుడిగా ఆయనకు దేశంలో అపారమైన క్రేజ్ ఉంది. షేక్ హసీనా ప్రభుత్వం పతనమైన తర్వాత ఏర్పడిన రాజకీయ శూన్యతను భర్తీ చేస్తూ, దేశంలో ప్రజాస్వామ్యాన్ని మళ్ళీ పట్టాలెక్కించే బాధ్యతను ఆయన భుజాన వేసుకున్నారు. ప్రమాణ స్వీకార వేడుకకు దేశవిదేశీ ప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు హాజరవ్వగా, బయట వేలాది మంది ప్రజలు 'తారిఖ్ రెహ్మాన్ జిందాబాద్' అంటూ నినాదాలతో హోరెత్తించారు. నేటి తరం యువతకు తారిఖ్ రెహ్మాన్ ఒక ఆశాకిరణంలా కనిపిస్తున్నారు. డిజిటల్ బంగ్లాదేశ్ నిర్మాణం, ఉపాధి అవకాశాల కల్పన మరియు అవినీతి రహిత పాలనను అందిస్తామని ఆయన ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు యువతను బాగా ఆకర్షించాయి. 17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆయన స్వదేశానికి తిరిగి రావడం, వెంటనే అధికార బాధ్యతలు చేపట్టడం బంగ్లాదేశ్ రాజకీయాల్లో ఒక కొత్త ఉత్సాహాన్ని నింపింది. గత ప్రభుత్వ హయాంలో అణిచివేతకు గురైన రాజకీయ శ్రేణులు ఇప్పుడు స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నాయి. ప్రమాణ స్వీకారం అనంతరం దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించిన తారిఖ్ రెహ్మాన్, ఇది తన విజయం కాదని, బంగ్లాదేశ్ ప్రజల విజయమని ప్రకటించారు. దేశంలో శాంతిభద్రతల పునరుద్ధరణే తన ప్రథమ ప్రాధాన్యమని, కక్షసాధింపు చర్యలకు తావులేకుండా అందరినీ కలుపుకుని ముందుకు సాగుతానని భరోసా ఇచ్చారు. గతంలో ఎదురైన చేదు అనుభవాలను పక్కనపెట్టి, నవ బంగ్లాదేశ్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాన్ని గట్టెక్కించడం ఇప్పుడు ఆయన ముందున్న అతిపెద్ద సవాలు. భారత్ సహా పొరుగు దేశాలతో బంగ్లాదేశ్ సంబంధాలు ఇప్పుడు ఎలా ఉండబోతున్నాయన్నది అంతర్జాతీయ స్థాయిలో ఆసక్తికరంగా మారింది. గతంలో బీఎన్‌పీ హయాంలో ఉన్న పరిస్థితులను గుర్తు చేసుకుంటున్న విశ్లేషకులు, ఇప్పుడు తారిఖ్ రెహ్మాన్ అనుసరించబోయే విదేశాంగ విధానంపై దృష్టి సారించారు. అయితే, తన ప్రసంగంలో పొరుగు దేశాలతో సుహృద్భావ సంబంధాలను కోరుకుంటున్నట్లు ఆయన స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. ప్రాంతీయ భద్రత మరియు వాణిజ్య రంగాలు మరింత బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు. తారిఖ్ రెహ్మాన్ ప్రస్థానం పూలపాన్పు ఏమీ కాదు. లండన్‌లో ఉన్న సమయంలో ఆయన అనేక చట్టపరమైన చిక్కులను, అవినీతి ఆరోపణలను ఎదుర్కొన్నారు. అయితే వాటన్నింటినీ రాజకీయ కుట్రలుగా ఆయన వర్గం కొట్టిపారేస్తూ వచ్చింది. ఇప్పుడు ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం ద్వారా ఆ ఆరోపణలన్నింటికీ ప్రజాతీర్పు ద్వారానే సమాధానం చెప్పినట్లయింది. ఆయన నాయకత్వంలో బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థ మళ్ళీ పుంజుకుంటుందని, అంతర్జాతీయ పెట్టుబడులు వస్తాయని వ్యాపార వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# కేసీఆర్‌ది ఏ జాతి అంటావా?

**మొదటిపేజీ తరువాయి**

కొందరు సీమాంధ్ర నేతల సంచులు మోశారని విమర్శించారు. అప్పట్లో జై తెలంగాణ అనడానికి భయపడిన వారు ఇప్పుడు కేసీఆర్‌ను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు.

తమది రాణీ రుద్రమదేవి, సమ్మక్కసారక్కల వీరత్వపు జాతి అని కేటీఆర్ గర్వంగా ప్రకటించారు. తెలంగాణ కోసం పోరాడిన సబ్బండ వర్గాల ప్రతినిధిగా కేసీఆర్ నిలిచారని, ఆయన ఏ ఒక్క కులానికో పరిమితం కాలేదని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తన మురికి భాషను మార్చుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదని కేటీఆర్ హెచ్చరించారు. ప్రస్తుత తరానికి తగ్గట్టుగా రాజకీయాలు ఉండాలి కానీ, ఇలాంటి నీచమైన విమర్శలు కాదని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. హార్వర్డ్ వంటి యూనివర్సిటీల్లో శిక్షణ పొందినా రేవంత్ రెడ్డి ప్రవర్తనలో మార్పు రాలేదని విమర్శించారు. "కుక్క తోక వంకర" అన్న చందంగా సీఎం వైఖరి ఉందని, ఆయన నోరు తెరిస్తే కేవలం విషం మాత్రమే వస్తోందని మండిపడ్డారు. పాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నేతలపై వ్యక్తిగత దాడులు చేయడం ఒక ముఖ్యమంత్రికి తగని పని అని ఆయన పేర్కొన్నారు.




తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర అజరామరమని, ఆ చరిత్రను ఎవరూ చెరపలేరని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల నిర్మాణం, సంక్షేమ పథకాల అమలుతో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టిన ఘనత కేసీఆర్‌దేనని చెప్పారు. అలాంటి నాయకుడిపై చిల్లర వ్యాఖ్యలు చేయడం వల్ల రేవంత్ రెడ్డి తన స్థాయిని తానే తగ్గించుకుంటున్నారని అన్నారు. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారే తప్ప ఇలాంటి కుల రాజకీయాలను కాదని హితవు పలికారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి కుంటుపడిందని, కేవలం మాటల గారడీతో ప్రజలను మభ్యపెడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. పాలన చేతకాక కేసీఆర్ కుటుంబంపై పడి ఏడవడం రేవంత్‌కు అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం వదిలేసి, ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు.

కేసీఆర్ చేసిన త్యాగాలను విస్మరించి మాట్లాడటం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని తొక్కేయడమేనని కేటీఆర్ అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో కోట్లాది మందిని ఏకం చేసిన వ్యక్తిని తూలనాడటం సమంజసం కాదన్నారు. రేవంత్ రెడ్డికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల మీద అవగాహన లేదని, అందుకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి తన భాషను నియంత్రించుకోవాలని కేటీఆర్ సూచించారు. సోషల్ మీడియా యుగంలో యువత అంతా గమనిస్తోందని, సంస్కారం లేని నాయకులను వారు అంగీకరించరని కేటీఆర్ హెచ్చరించారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమే కానీ, అవి ఒక పరిధిలో ఉండాలని కోరారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సమాజంలో తప్పుడు సంకేతాలను పంపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఒక శక్తి అని, ఆ శక్తిని అణచడం ఎవరి తరం కాదని ఆయన పునరుద్ఘాటించారు. తెలంగాణ అస్తిత్వం, గౌరవం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాడుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా, ఎంతగా దూషించినా కేసీఆర్ పట్ల ప్రజల్లో ఉన్న అభిమానాన్ని తగ్గించలేరని చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతిలో రేవంత్ రెడ్డికి గట్టి సమాధానం చెబుతారని, సత్యమే ఎప్పుడూ జయిస్తుందని కేటీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు. దీనితో తెలంగాణలో రేవంత్ వర్సెస్ కేటీఆర్ మాటల యుద్ధం మరింత వేడెక్కింది.

# 'ఐబొమ్మ' రవికి బెయిల్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సినిమా పైరసీ ప్రపంచంలో పెను సంచలనం సృష్టించిన ఐబొమ్మ వెబ్‌సైట్ వ్యవహారంలో కీలక మలుపు చోటు చేసుకుంది. ఈ వెబ్‌సైట్ వెనుక ఉన్న ప్రధాన సూత్రధారి ఇమంది రవికి తెలంగాణ హైకోర్టు తాజాగా షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. గత కొంతకాలంగా జైలు శిక్ష అనుభవిస్తున్న రవికి ఊరట లభించినప్పటికీ, కోర్టు విధించిన ఆంక్షలు మాత్రం అత్యంత కఠినంగా ఉండటం విశేషం. ముఖ్యంగా డిజిటల్ యుగంలో ఇంటర్నెట్ వినియోగంపై పూర్తిస్థాయిలో ఆంక్షలు విధించడం సర్వత్రా చర్చనీయాంశమైంది. న్యాయస్థానం విధించిన నిబంధనల ప్రకారం, రవి తన పాస్‌పోర్టును తక్షణమే కోర్టులో అప్పగించాల్సి ఉంటుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని న్యాయమూర్తి స్పష్టం చేశారు. అలాగే దర్యాప్తునకు సహకరించే క్రమంలో ప్రతిరోజూ సీసీఎస్ పోలీసుల ఎదుట హాజరు కావాలని ఆదేశించారు. ఈ నిబంధనల ఉల్లంఘన జరిగితే బెయిల్ రద్దు చేసే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. పైరసీ నెట్‌వర్క్‌ను తిరిగి పునరుద్ధరించకుండా ఉండేందుకే కోర్టు ఈ స్థాయి నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. అయితే ఈ బెయిల్ ఆర్డర్‌లో అత్యంత ఆసక్తికరమైన అంశం ఇంటర్నెట్ వినియోగంపై నిషేధం. ప్రస్తుత జనరేషన్‌లో స్మార్ట్‌ఫోన్ లేకుండా నిమిషం గడపడం కష్టమైన తరుణంలో, రవి ఎలాంటి ఇంటర్నెట్ సౌకర్యాన్ని సొంతంగా వాడకూడదని కోర్టు తేల్చి చెప్పింది. ఒకవేళ ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తి నెట్ వాడాల్సి వస్తే, ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని నిబంధన విధించింది. డిజిటల్ క్రైమ్ ద్వారానే సామ్రాజ్యాన్ని నిర్మించిన వ్యక్తి కావడంతో, సాంకేతికతకు అతడిని దూరం ఉంచాలని న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. నిజానికి రవిపై ఉన్న ఆరోపణలు సామాన్యమైనవి కావు. సినిమా పైరసీ, కాపీరైట్ ఉల్లంఘన, ఐటీ యాక్ట్ సహా మనీ లాండరింగ్ వంటి మొత్తం ఐదు సీరియస్ కేసులు అతడిపై నమోదయ్యాయి. ఒక భారీ మాఫియా తరహాలో ఈ వ్యవహారం నడిచినట్లు పోలీసులు ఆధారాలు సేకరించారు. ఓవర్సీస్ మార్కెట్ నుంచి సినిమాలను అక్రమంగా సేకరించి, వాటిని తన వెబ్‌సైట్ ద్వారా ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉంచేవాడు. తద్వారా చిత్ర పరిశ్రమకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లిందని సినీ పెద్దలు గగ్గోలు పెడుతున్నారు. దర్యాప్తులో వెలుగుచూసిన ఆర్థిక లావాదేవీలు పోలీసులను సైతం విస్మయానికి గురిచేశాయి. రవి సినిమాల ప్రింట్‌లను కొనుగోలు చేసేందుకు పక్కా ప్లాన్‌తో వ్యవహరించేవాడు. సాధారణ నాణ్యత కలిగిన ప్రింట్‌కు 100 డాలర్లు, అత్యంత నాణ్యత కలిగిన హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించి విదేశీ ఏజెంట్ల నుంచి సేకరించేవాడు. ఇలా సేకరించిన సినిమాలను ఐబొమ్మలో అప్‌లోడ్ చేసి కోట్లాది మంది వీక్షకులను ఆకర్షించేవాడు. ఈ లావాదేవీలన్నీ డాలర్ల రూపంలోనే జరగడం గమనార్హం. పోలీసులు రవికి సంబంధించిన మొత్తం ఏడు బ్యాంకు ఖాతాలను గుర్తించారు. ఆ ఖాతాల్లో ఏకంగా రూ. 13.40 కోట్ల నగదు ఉన్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. కేవలం వెబ్‌సైట్ ట్రాఫిక్ మాత్రమే కాకుండా, అందులో ప్రదర్శించే బెట్టింగ్ ప్రకటనల ద్వారా భారీగా ఆర్జించినట్లు తేలింది. కేవలం




బెట్టింగ్ యాడ్స్ ద్వారానే రూ. 1.78 కోట్లు కూడబెట్టినట్లు ఆధారాలు లభించాయి. అంటే పైరసీ కేవలం వినోదం కోసం కాకుండా, ఒక పక్కా వ్యాపారంగా మలచుకున్నాడని అధికారులు భావిస్తున్నారు. ఈ ఆర్థిక అక్రమాలు కేవలం రవి వ్యక్తిగత ఖాతాలకే పరిమితం కాలేదు. తన సోదరి చంద్రిక పేరుతో ఉన్న ఖాతాకు సుమారు రూ. 90 లక్షల నగదును బదిలీ చేసినట్లు విచారణలో బయటపడింది. అక్రమంగా సంపాదించిన సొమ్మును ఇలా మళ్లించడం ద్వారా మనీ లాండరింగ్‌కు పాల్పడినట్లు అభియోగాలు మోపారు. ఈ భారీ మొత్తాన్ని విదేశీ కరెన్సీ నుంచి భారతీయ కరెన్సీలోకి మార్చే క్రమంలో హవాలా మార్గాలను కూడా వినియోగించి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. సినిమా రంగంపై ఐబొమ్మ ప్రభావం ఎంత ఉందో అందరికీ తెలిసిందే. థియేటర్లలో సినిమా విడుదలైన గంటల్లోనే హెచ్‌డీ ప్రింట్‌లు వెబ్‌సైట్‌లో దర్శనమివ్వడం వెనుక ఎంతటి పెద్ద నెట్‌వర్క్ ఉందో ఈ కేసు ద్వారా స్పష్టమైంది. దీనివల్ల నిర్మాతలకు కలిగే నష్టం కొన్ని వందల కోట్లలో ఉంటుందని ఇండస్ట్రీ వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. అందుకే ఈ కేసును తెలంగాణ పోలీసులు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. రవిని అరెస్ట్ చేయడం ద్వారా పైరసీ ప్రపంచానికి ఒక గట్టి హెచ్చరిక పంపారు. టెక్నాలజీని వాడుకుని చట్టం కళ్ళు గప్పి తప్పించుకోవచ్చని భావించే నేరగాళ్లకు ఈ కేసు ఒక గుణపాఠం లాంటిది. ఇంటర్నెట్ వినియోగంపై కోర్టు విధించిన నిషేధం వల్ల రవి బయటకు వచ్చినా, అతడి కార్యకలాపాలు దాదాపు స్తంభించిపోతాయి. ఒకవేళ దొంగచాటుగా నెట్ వాడినా పోలీసుల నిఘా నుంచి తప్పించుకోవడం సాధ్యం కాదు.



# డిప్రెషన్‌కు చెక్

**విశాలభారతి, ఆరోగ్యం:**

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ఒత్తిడి, డిప్రెషన్ అనేవి కామన్ అయిపోయాయి. అయితే డిప్రెషన్‌కు, శారీరక శ్రమకు మధ్య విడదీయలేని సంబంధం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. డిప్రెషన్ బారిన పడినప్పుడు సహజంగానే వ్యాయామంపై ఆసక్తి తగ్గుతుంది, దీనివల్ల శారీరక శ్రమ లోపించి సమస్య మరింత జటిలమవుతుంది. ఇది ఒక విషవలయంలా మనిషిని చుట్టుముడుతుంది. అయితే, ఈ చక్రం నుంచి బయటపడాలంటే వ్యాయామమే అత్యుత్తమ మార్గమని తాజా అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. కేవలం మందుల మీదనే ఆధారపడకుండా, బరువులెత్తడం వంటి వ్యాయామాలను దైనందిన జీవితంలో భాగం చేసుకుంటే అద్భుతమైన ఫలితాలు ఉంటాయని లంకాషైర్ విశ్వవిద్యాలయ పరిశోధకులు వెల్లడించారు.

శారీరక శ్రమ కేవలం కండరాల దృఢత్వానికే కాదు, మెదడు పనితీరుకు కూడా ఎంతో అవసరమని ఈ అధ్యయనం నొక్కి చెప్పింది. సుమారు 70కి పైగా ప్రయోగాలను విశ్లేషించిన శాస్త్రవేత్తలు, వ్యాయామం వల్ల శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతుందని గుర్తించారు. అంతేకాకుండా, మన శరీరంలోని సర్కాడియన్ రిథమ్ అంటే జీవ గడియారం క్రమబద్ధం అవుతుంది. దీనివల్ల నిద్రలేమి సమస్య తొలగి, గాఢ నిద్ర పడుతుంది. ప్రధానంగా మెదడులో నాడీ కణాల వృద్ధికి తోడ్పడే 'బ్రెయిన్ డిరైవ్డ్ న్యూరో ట్రోఫిక్ ఫ్యాక్టర్' విడుదలను వ్యాయామం ప్రేరేపిస్తుంది. ఈ ఫ్యాక్టర్ మనిషి మూడ్‌ను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది, తద్వారా నిరాశ నిస్పృహలు తగ్గుముఖం పడతాయి.

డిప్రెషన్ నుంచి కోలుకోవడానికి కేవలం ఒక్క రకమైన చికిత్స సరిపోదని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. మానసిక స్థితిని మెరుగుపరిచే సైకోథెరపీ, యాంటీ డిప్రెసెంట్ మందులతో పాటు వ్యాయామాన్ని జోడించినప్పుడు రికవరీ రేటు చాలా వేగంగా ఉంటుందని గత పరిశోధనలు కూడా నిరూపించాయి. అందుకే సైకాలజిస్టులు తమ పేషెంట్లకు మందులతో పాటు విధిగా వ్యాయామం చేయాలని సూచిస్తున్నారు. మీరు మందులు వాడుతున్నా లేదా ప్రాథమిక దశలో ఉన్నా, శారీరక శ్రమను చికిత్సలో భాగంగా చూడాలి. ఇది మెదడులోని రసాయన సమతుల్యతను కాపాడి, మనిషిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. చికిత్సా ప్రణాళికలో వ్యాయామం అనేది ఒక అదనపు ఆప్షన్ కాదు, అది ఒక అనివార్య అవసరమని గుర్తించాలి. వ్యాయామం అంటే ఏదో మొక్కుబడిగా చేసేది కాదని, దాని తీవ్రత కూడా ఫలితాలపై ప్రభావం చూపుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

తక్కువ శ్రమతో కూడిన వ్యాయామాల కంటే, శరీరాన్ని ఒకింత కష్టపెట్టే 'హై ఇంటెన్సిటీ' వ్యాయామాలు డిప్రెషన్ తగ్గించడంలో చురుగ్గా పనిచేస్తాయి. రోజుకు కనీసం 10 నుండి 20 నిమిషాల పాటు చెమట పట్టేలా శ్రమించినా సరిపోతుంది. అయితే ఇది మరీ కఠినంగా ఉండాల్సిన అవసరం లేదు. ప్రతి వ్యక్తి తన శరీర సామర్థ్యాన్ని బట్టి, ఆయాసం వచ్చేలా చేసే పనులను ఎంచుకోవాలి. గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస వేగం పెరగడం వంటివి మెదడుకు తాజా ఆక్సిజన్‌ను అందించి ఉత్సాహాన్ని ఇస్తాయి. ఏ రకమైన వ్యాయామం చేయాలనే విషయంలో చాలా మందికి సందేహాలు ఉంటాయి. వాకింగ్, జాగింగ్, యోగా, వెయిట్ లిఫ్టింగ్.. ఇలా ఏదైనా మేలు చేసేదే. అయితే డిప్రెషన్ తీవ్రతను బట్టి కొన్ని ప్రత్యేక ఫలితాలు కనిపిస్తున్నాయి. ఉదాహరణకు, గత కొద్ది వారాలుగా తీవ్ర నిరాశలో ఉన్నవారికి 'డ్యాన్స్' ఒక గొప్ప థెరపీలా పనిచేస్తుందని పరిశోధనల్లో తేలింది. సంగీతం, లయబద్ధమైన కదలికలు మెదడును ఉత్తేజపరుస్తాయి. అలాగే లింగభేదాన్ని బట్టి కూడా ఫలితాల్లో మార్పులు ఉండవచ్చు. మహిళలకు సైక్లింగ్, బరువులెత్తడం వంటివి అధిక ప్రయోజనాన్ని ఇస్తుండగా, పురుషులకు యోగా, థాయ్ చీ వంటివి మానసిక ప్రశాంతతను చేకూరుస్తున్నాయి. వయసును బట్టి కూడా వ్యాయామ ఎంపిక మారడం మంచిది. ఒంటరితనం అనేది డిప్రెషన్‌కు ప్రధాన లక్షణం మరియు కారణం కూడా. అందుకే వ్యాయామాన్ని కూడా ఒంటరిగా కాకుండా నలుగురితో కలిసి చేయడం వల్ల మెరుగైన ఫలితాలు ఉంటాయి. గ్రూప్ వర్కవుట్స్ లేదా జిమ్‌లో ఇతరులతో కలిసి వ్యాయామం చేయడం వల్ల సామాజిక సంబంధాలు మెరుగుపడతాయి. నలుగురిని చూసినప్పుడు మనలో కూడా ఒక రకమైన పోటీతత్వం, ఉత్సాహం పెరుగుతాయి. ఇతరుల సమక్షంలో వ్యాయామం చేయడం వల్ల క్రమశిక్షణ పెరుగుతుంది మరియు ఒంటరిగా ఉన్నప్పుడు కలిగే ప్రతికూల ఆలోచనలకు తావుండదు. సామాజిక అనుసంధానం అనేది డిప్రెషన్ మబ్బులను తొలగించడానికి ఒక అద్భుతమైన మార్గం అని సామాజిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఏదైనా ఒక పనిలో నైపుణ్యం సాధించడం మనిషికి గొప్ప సంతృప్తినిస్తుంది. వ్యాయామం విషయంలో కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది. మొదటి రోజు తక్కువ బరువు ఎత్తిన వ్యక్తి, క్రమంగా ఎక్కువ బరువు ఎత్తగలిగితే అది అతనిలో 'నేను ఏదైనా సాధించగలను' అనే నమ్మకాన్ని కలిగిస్తుంది. డిప్రెషన్ అనేది మనిషిని 'నువ్వు ఏమీ చేయలేవు' అని భ్రమ పెడుతుంటుంది.

# తెలంగాణ రాష్ట్రాన్ని నెం1గా నిలిపిన శక్తి కేసిఆర్

- అనేక సంక్షేమాలు పెట్టిన పేదల పెద్దకొడుకు కేసీఆర్
- కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మండల మరియు పట్టణ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మునుగోడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి,అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు అందజేయడం జరిగినది.తదనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఉద్యమ నాయకుడు



కెసిఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి ప్రభుత్వం సంక్షేమంలో అభివృద్ధిలో నూ ముందుంది దేశంలోనే తెలంగాణ నెంబర్1 స్థానాల్లో నిలిపి ఆదర్శంగా నిలిచారు.పేదలకు ఆసరా పింఛన్లు,కెసిఆర్ కిట్టు,కళ్యాణ,లక్ష్మి షాదీ ముబారక్ లాంటి పథకాలను ప్రవేశపెట్టి పేదవారి గుండెల్లో నిలిచి వారికి ఒక పెద్ద కొడుకు లాగా నిలిచారు.రైతులకు కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లు అందించి వారికి 24 గంటల కరెంటు ఇచ్చి, రైతు బంధు,రైతు బీమా వంటి పథకాలను ప్రవేశ పెట్టి రైతుల గుండెల్లో నిలిచిన రైతు బాంధవుడు కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఏఎంసీ చైర్మన్ పెద్దింటి బుచ్చిరెడ్డి బొడ్డు శ్రీనివాసరెడ్డి తాజా కౌన్సిలర్లు ఉదరి యాదయ్య కోయిల శేఖర్ గౌడ్, గడ్డం ఇందిరా రాజరత్నం దయాకరాచారి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు సూరి మల్లేశం గౌడ్ మరియు సర్పంచులు కాకి శ్రీలత సుధాకర్ సామిరెడ్డి,భారతమ్మ జనార్ధన్ రెడ్డి,కానుగు బాలరాజు,తూర్పునూరు మల్లేష్ గౌడ్,చుక్క యాదయ్య,తాండూరు పరమేష్,అలాల్ పాషా,గుండెబోయిన వెంకటేశం,అంజయ్య యాదవ్,జక్కడి మహేందర్ రెడ్డి,కొత్త పర్వతాలు ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,చిన్నం బాలరాజు,రమణగోని రఘు,మల్లేశం,జమీర్,మున్నా,అల్మాస్పేట కృష్ణ,దోర్నాల నరేష్,ఎన్నాళ్ళ ప్రతాపరెడ్డి,ఉదరి రాకేష్,గంగాదేవి శివ,సురుకంటి శంకర్ రెడ్డి,బక్కతట్ల లింగస్వామి,సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి,కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,నరేంద్ర,సాగర్,శివ,బొమ్మిడి రఘునందన్ రెడ్డి,కానుగు శివ తదితరులు పాల్గొన్నారు.

## జనగామను మింగేసే ప్రమాదం?

**విశాలభారతి:** జీడికే1 ఇంక్లైన్ బొగ్గు గనిలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదం ఆలస్యంగా బయటకు రావడంతో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ప్రమాదాన్ని సమయానికి గుర్తించకపోతే సమీపంలోని జనగామ గ్రామం మొత్తం బూడిదయ్యేదని కార్మిక సంఘాలు, స్థానిక నాయకులు ఆరోపిస్తున్నారు. ఫిబ్రవరి 7న గనిలోని 30వ లెవెల్ కోల్ బంకర్ సమీపంలో ఉన్న బెల్ట్ అకస్మాత్తుగా మంటలు అంటుకొని అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ప్రారంభ దశలోనే గమనించి మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఒక గంట ఆలస్యమైతే మంటలు విస్తరించి గని మొత్తం ఖాళీ కావడంతో పాటు, గని క్రింద కోల్ వర్క్ జరుగుతున్న జనగామ గ్రామం పరిసరాలు తీవ్ర ప్రమాదానికి గురయ్యేవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా సింగరేణిలో వారం లో ఒక ప్లే డే ఇవ్వడం ఆనవాయితీగా ఉండగా, ఈ ఘటనను బయటకు రాకుండా ఉంచేందుకు అదే రోజు పెద్ద సంఖ్యలో ప్లే డేలు ఇచ్చినట్టు సమాచారం వెలువడింది. దీనిపై కార్మిక సంఘాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే ఈ గని అధికారులపై పలు ఆరోపణలు ఉన్నాయని, ముఖ్యంగా కార్మికుల భద్రత విషయంలో నిర్లక్ష్యం కొనసాగుతుందని యూనియన్ నాయకులు మండిపడుతున్నారు. ఈ ఘటన కూడా అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు ఆరోపించారు. ఈ సంఘటనపై ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకొని పూర్తి స్థాయి విచారణ జరపాలని, కార్మికుల భద్రత కోసం కఠిన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేసిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని కార్మిక సంఘాలు, స్థానిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



**వాజీడు, విశాలభారతి:** వాజేడు మండల ధర్మవరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ 72 జనమ్మదిన వేడుకలనూ ధర్మవరం అయ్యావారి పేట,యూత్ నాయకులు తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగా బీఆర్ఎస్ పార్టీ వాజేడు మండల అధ్యక్షుడు పెనుమాల్లు రామకృష్ణ రెడ్డి హాజరు కేక్ కట్ చేసినారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాకార్యదర్శి సోమిడి నరసింహ రావు,,ఉపఅధ్యక్షుడు కోత్తగట్టు సాంబమూర్తి. యూత్ మండల ప్రధాకార్యదర్శి బొల్లే అధినారాయ. చింతూరు సర్పంచ్ తెల్లం సుమాంజలి,. బొల్లే సూర్యం . తాడురి. సంపత్. వడల్ల. సురేశ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అల్లి సూరిబాబు. తెల్లం బుల్లేశ్వరారావు.బచ్చు సత్యనారాయణ. పాయం జానకిరామ్. మీనయ్య. కీసారి రాజు. బలుసుపాటి. రాజు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నవితరణ

**చౌటుప్పల్, విశాలభారతి:** మున్సిపాలిటీలోని బస్టాండ్ వద్ద చౌటుప్పల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య సందర్బంగా అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచి కంటి భాస్కర్ గుప్తా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చౌటుప్పల ఆర్యవైశ్యులు అందరు కలిసి ప్రతి అమావాస్య రోజున పేదలకు అన్న ప్రసాదం పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సోమవారం సత్తయ్య,కామిశెట్టి చంద్రశేఖర్,తడకమళ్ళ శ్రీనివాస్,కాంసెట్టి భాస్కర్,దాచేపల్లి శ్రీనివాస్,మంచి కట్టి రమేష్,నీలా రమేష్,నీల సత్యనారాయణ,ఊర కృష్ణమూర్తి,సింగిడికొండ శీను సాయి,గట్టు వినోద్,మరి అలా కనకయ్య,తాటిచెట్టు వెంకటేశ్వర్లు,వి.శోభన్ బాబు,సతీష్ కుమార్,గుండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

- మోగుదాల పావని రమేష్ గౌడ్ మున్సిపల్ చైర్మన్
- చైర్మన్‌ను సన్మానించిన వాని విప్లవ గౌడ్ కౌన్సిలర్



**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని ఇటీవల చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ గా మోగుదాల పావని రమేష్ గౌడ్ మరియు వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ లను కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.ఈ సందర్భంగా 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ గౌడ్ మున్సిపాలిటీ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన సందర్భంగా మోగదాల పావని రమేష్ గౌడ్ కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపి వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది.తదనంతరం మున్సిపల్ చైర్మన్ మోగుదల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ..నూతన కౌన్సిలర్లకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ..చౌటుప్పల్ పట్టణ అభివృద్ధికై కౌన్సిల్ సభ్యులను అందరినీ కలుపుకొని అహర్నిశలు కృషి చేస్తానని,నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ,పట్టణంలోని ప్రతి సమస్యను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.నా ఈ చైర్మన్ ఎన్నికకు సహకరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి మరియు తోటి కౌన్సిలర్లకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాని ఈ సందర్భంగా అయన తెలిపారు.

## ఖని నుండి పూరి జగన్నాథ క్షేత్రానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు

**విశాలభారతి, గోదావరిఖని:** సమస్త ప్రయాణికులకు తెలియజేయునది ఏమనగా తేది 22022026 రోజున గోదావరిఖని పెద్దపల్లి మరియు కరీంనగర్ నుండి పూరి జగన్నాథ్ క్షేత్రానికి ప్రత్యేకంగా సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేయడం జరిగిందని గోదావరిఖని డిపో మేనేజర్ ఎం. నాగభూషణం తెలిపారు. తేది 22/02/2026 రోజు మధ్యాహ్నం 01:00 గంటలకు గోదావరిఖని నుండి బయలుదేరి ఈ బస్సు అన్నవరం, సింహాచలం, పూరి జగన్నాథ్, కోణార్క్, అరసవిల్లి, శ్రీ కుర్మం, వైజాగ్ బీచ్, పిఠాపురం, ద్రాక్షారామం, మరియు విజయవాడ. ఈ పది యాత్రలు దర్శనం అనంతరం తిరిగి 28/02/2026 నాడు గోదావరిఖనికి చేరుకుంటుంది. ఈ ప్రయాణానికి చార్జీలు పెద్దలకు 6800 రూ. పిల్లలకు 4500 రూ. గా నిర్ణయించారు. మరిన్ని వివరాలకు 7382847596,7013504982 నంబర్లను సంప్రదించగలరని తెలిపారు. కావున భక్తులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని గోదావరిఖని డిపో మేనేజర్ యం. నాగభూషణం తెలిపారు.

## తెలంగాణ అస్తిత్వ శిఖరం స్వరాష్ట్ర సాధకులు కేసీఆర్

**విశాలభారతి, గోదావరిఖని:** ఉద్యమ కెరటమై ఎగిసి, పరిపాలనలో మేటిగా నిలిచి..తెలంగాణ ఆత్మగౌరవ జెండాను ఢిల్లీ కోటపై ఎగరేసిన ధీశాలి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు.తెలంగాణ జాతిపిత, ఉద్యమ ప్రగతి రథసారధి, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం శిబిరం నిర్వహించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన ప్రాణాన్ని సైతం ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత కేసిఆర్ అని, ఇలాంటి నాయకుడు ప్రజల ఆశీస్సులతో దేవుని దయతో నిండు నూరేళ్లు జీవించి, తెలంగాణ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా కావాలని మనస్ఫూర్తిగా కోరారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో ముందుకు సాగిందని చెప్పారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందించిన ఘనత కేసీఆర్‌దన్నారు. ఈ కార్యక్రమం లో బీ.ఆర్.ఎస్ దాని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## న్యాయం ఎప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ వైపే ఉంటుంది



- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్

**దేవరుప్పల, విశాలభారతి:**

తొర్రురు మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్నందుకు దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో జనగామసూర్యాపేట ప్రధాన రహదారి చౌరస్తాలో టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్న దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా నల్ల శ్రీరామ్ మాట్లాడుతూ, తొర్రురు మున్సిపల్ చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్నందుకు ఎమ్మెల్యే యశస్విని కి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డికి, ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని,తొర్రురు ప్రజలు ప్రజా పాలనకే మద్దతు పలికారని,డ్రా తీసినా కూడా కాంగ్రెస్ పార్టీకే మొగ్గుచూపి దైవం కూడా మాకు అండగా నిలిచిందని,ఇక్కడున్న మాజీ మంత్రి గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన కార్యకర్తలు తీసుకెళ్లి ఎంపిపి పదవిని వారి అభ్యర్థికి కట్టబెట్టిన సందర్భాలున్నాయని,ఇప్పుడు మాకు న్యాయం అండగా నిలబడిందని, అహర్నిశలు కష్టపడి కాంగ్రెస్ పార్టీని గెలిపించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న,ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్ కొంగరి ఉమేష్,ప్రజా ప్రతినిధులు,మండల నాయకులు బోనగిరి యాకస్వామి,మహ్మద్ జాకిర్,రెడ్డి రాజుల రమేష్,వరకేల రతన్,దౌపాటి రవి, అనిల్, చంద్రశేఖర్, రాజేందర్, వెంకన్న, అంజన్న,తదితర నాయకులు,యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖనిలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**విశాలభారతి, గోదావరిఖని:**

పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మహానేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మ దినాన్ని పురస్కరించుకొని రామగుండం నియోజకవర్గం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో మంగళవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ స్వరాష్ట్ర సంకల్పమే దీక్షగా స్వాభిమానాన్ని శ్వాసగా మార్చిన ఉద్యమ మహానేత, స్వరాష్ట్ర సాధకుడు, పేదల భవిష్యత్తుకు బాటలు వేసిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం ఆనందదాయకం అన్నారు. పేదల పక్షపాతిగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి వ్యవసాయం దండగ అన్న వారి కళ్లు తెరిపించి రైతుబంధు పేరుతో దేశానికే దశాదిశా చూపిన మహా నాయకుడు కేసీఆర్ అన్నారు. రైతుల కన్నీళ్లు తుడిచి రైతు బాంధవుడిగా ఇప్పటికీ రైతుల గుండెల్లో కొలువైన ఉద్యమ నాయకుడు కెసిఆర్ కొరకు ప్రజానికం ఎదురుచూస్తుంది అన్నారు. స్వరాష్ట్ర సంకల్పమే ధ్యేయంగా ఉద్యమాన్ని రచించి తెలంగాణ సాధించి ప్రజల గుండెల్లో తెలంగాణ 'బాపు'గా చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. రామగుండం నియోజకవర్గం పేద ప్రజల పక్షాన కెసిఆర్ బాపుకు వ్యాల్ల హరీష్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి బి జి కె ఎస్ నాయకులు మాదాసి రామ్మూర్తి వడ్డేపల్లి శంకర్ బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహీద్ పాషా, మాజీ కో ఆప్షన్ తస్లీమ్ భాను, మాజీ కార్పొరేటర్లు బొబ్బిలి సతీష్, ఐత శివకుమార్, బక్కి కిషన్, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, కొండా సురేష్, పోయిల రవి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రామస్వామి, మెరుగు చంద్రమౌళి, చొప్పరి శ్రీనివాస్, పోలాడి శ్రీనివాసరావు, పర్స స్వాతి, కడమల్ల శ్రీహరి, నడిపెల్లి సాయి, శ్రవణ్, బొట్ల పోషం, కృష్ణస్వామి, రోడ్డ సంపత్, రంగు దుర్గ ప్రసాద్, సిగిరి రాము, సురేందర్, దిగువ యాదగిరి, మామిడాల రాము, రుద్రారపులక్ష్మి, రాజమ్మ,సుమతి, అనిల్, యుగేందర్, శ్యామ్,కందుగుల రాజు, చత్రియ కమలాస్, సాయి, శివానందం పాల్గొన్నారు.

## సిబిఐటిలో ఘనంగా 'సుధీ2026'

**విశాలభారతి, హైదరాబాద్:**

సాంకేతిక ఆవిష్కరణలే సమాజ ప్రగతికి మూలం హైదరాబాద్‌లోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాల చైతన్య భారతీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవం "సుధీ-2026" ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. గౌరవ అతిథులుగా ప్రొఫెసర్ ఎ. కృష్ణయ్య, రవి కుమార్ మెదూరి పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరి చందన మాట్లాడుతూ, విద్యార్థులు పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా సమాజ సమస్యలకు ప్రాయోగిక పరిష్కారాలను వెతకాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా 'స్వడిజైన్' మరియు 'డిజైన్ ఫర్ ఇండియా' స్ఫూర్తితో స్థానిక అవసరాలకు తగ్గట్లుగా స్వదేశీ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. డిజిటల్ టెక్నాలజీ, మేధో సంపత్తి రంగాల్లో వస్తున్న మార్పులను అందిపుచ్చుకుంటూ విద్యార్థులు తమ ఆవిష్కరణలను పేటెంట్ దిశగా తీసుకెళ్లాలని అతిథులు ఉద్బోధించారు. సుధీ-2026



చైర్‌పర్సన్ ప్రొఫెసర్ కె. రాధిక ఈ ఈవెంట్ విశేషాలను వివరిస్తూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, రోబోటిక్స్ వంటి అత్యాధునిక రంగాల్లో హ్యాకథాన్లు, వర్క్‌షాపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల సాంకేతిక ప్రతిభను ప్రదర్శించేందుకు ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్లు ఒక వేదికగా నిలిచాయని పేర్కొన్నారు. చివరగా కోచైర్మన్ ప్రొఫెసర్ ఎం. బాలసుబ్బారెడ్డి వందన సమర్పణతో ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసింది.

## ఫైనల్ క్రికెట్ మ్యాచ్ లో తార్నాక తండర్స్ జయకేతనం

- అద్భుతంగా ఆడిన జర్నలిస్టులు.. ప్రధాని మోడి కేలోత్సవ్
- సనత్ నగర్ టైగర్స్ పై విజయ విహారం



**ముషీరాబాద్, విశాలభారతి:** ప్రధాని నరేంద్ర మోడీ క్రీడలను ప్రోత్సహించేందుకు కేలోత్సవ్ పేరిట కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి నేతృత్వంలో అటల్ బిహారీ వాజ్పేయి (ఏబీవీ) ఫౌండేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ లోని ఏడు నియోజకవర్గాలలో వివిధ క్రీడల పోటీలను నిర్వహించారు. అందులో భాగంగా మంగళవారం అంబర్పేట్ వాటర్ వర్క్స్ గ్రౌండ్లో జరిగిన ఫైనల్ క్రికెట్ మ్యాచ్ లో సనత్ నగర్ టైగర్స్ పై తార్నాక తండర్స్ ఘనవిజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన తార్నాక తండర్స్ 86 పరుగులు చేయగా, 87 పరుగుల విజయం కోసం సనత్ నగర్ టైగర్స్ బ్యాటింగ్ చేసి 10 ఓవర్స్ ముగిసే సరికి 61 పరుగులతో ఇన్నింగ్స్ ముగిసింది. దీంతో 26 పరుగుల తేడాతో తార్నాక తండర్స్ ఘన విజయం సాధించింది.ఈ క్రికెట్ టోర్నమెంట్లో 26 టీమ్ లు పాల్గొనగా మొదటి నుండి కెప్టెన్ రాజు నేతృత్వంలో తార్నాక థండర్స్ (జర్నలిస్టులు) అద్భుత ప్రతిభ కనబరుస్తూ బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్, కీపింగ్ లలో ఆల్ రౌండ్ ప్రతిభ చూపించి కప్పు గెలుచుకుంది. అద్భుతంగా ఆడారంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఫోన్ చేసి ప్రశంసలు గుప్పించారు. ఫైనల్ మ్యాచ్ లో బౌండరీ వద్ద తిరుమల్ క్యాచ్ పట్టడం జీవన్ రెడ్డి అద్భుత ఆట పటిమ,జాఫర్, దినేష్ చేసిన ఫీల్డింగ్ తార్నాక థండర్స్ విజయంలో కీలక మలుపుగా చెప్పుకోవచ్చు. తార్నాక తండర్స్ కెప్టెన్ జెస్టడీ రాజు, తిరుమల్ రెడ్డి,శివ,నరసింహరాజు, జీవన్ రెడ్డి, కిరణ్ కుమార్, గణేష్,దినేష్,హరీష్,విజయ్, విశ్వం గౌడ్,ఫిరోజ్, జాఫర్, రవి,వెంకట్ గౌడ్ తదితరులు ఆటలో ఉన్నారు.

## ఓటర్ లిస్ట్ మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



**నిజామాబాద్, విశాలభారతి:** ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ, ఇతర అంశాలపై సీ.ఈ.ఓ సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, 2002 వివరాలతో, ప్రస్తుత వివరాలు సరిపోలుస్తూ మ్యాపింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓ లు) తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో తిరుగుతూ, ఈ ప్రక్రియను పూర్తి చేసేలా చూడాలన్నారు. రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకుని, మ్యాపింగ్ ప్రక్రియకు సహకారం అందించేలా కృషి చేయాలని అన్నారు. తప్పిదాలకు తావులేకుండా నిర్ణీత గడువులోగా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసేలా రోజువారీగా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, 2002 ఓటర్ లిస్టు ప్రకారం కొత్త ఓటర్ లిస్టు మ్యాపింగ్ త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో కొంత జాప్యం జరిగిందని, ప్రస్తుతం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ అధికారులతో సమావేశమై ఓటర్ లిస్ట్ మ్యాపింగ్ పై సూచనలు చేశారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాలలో మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ చేసుకోని వారిని గుర్తిస్తూ, వెంటనే మ్యాపింగ్ పూర్తి చేసేలా చూడాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, కిరణ్మయి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి గుంతల సమస్యకు పరిష్కారం

- సర్పంచ్ అర్చన అజయ్ రెడ్డి



**మొయినాబాద్, విశాలభారతి:** మొయినాబాద్ మండలంలోని వెంకటాపురం నుండి నక్కలపల్లి వెళ్లే ప్రధాన రహదారి గుంతలతో దెబ్బతిని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాల కారణంగా రహదారి దెబ్బతిని వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. గ్రామస్థుల వినతిని స్వీకరించిన వెంటనే వెంకటాపురం సర్పంచ్ అర్చన అజయ్ రెడ్డి స్పందించి రహదారిపై మొరం వేయించే పనులను ప్రారంభించారు. దీంతో గుంతలు పూడ్చి రహదారి సాఫీగా మారడంతో రెండు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సమస్యను తక్షణమే పరిష్కరించినందుకు సర్పంచ్ అర్చన అజయ్ రెడ్డికి వెంకటాపురం, నక్కలపల్లి గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఇలాంటి చర్యలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## చెత్త పేరుకుపోయి దుర్వాసన.. కాలనీవాసుల ఆగ్రహం



**మొయినాబాద్, విశాలభారతి:** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో చెత్త భారీగా పేరుకుపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారి పక్కన మరియు కాలనీ గోడల వద్ద ప్లాస్టిక్ సంచులు, ఆహార అవశేషాలు, గృహ వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోంది. దీంతో కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ చెత్త సేకరణ చేయాల్సిన మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెత్తను ఎత్తుకెళ్లకపోవడంతో అక్కడికక్కడే చెత్త కుప్పలు ఏర్పడి, దోమలు, ఈగలు పెరుగుతున్నాయని, దీని వల్ల అంటువ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని భయపడుతున్నారు. కాలనీలో చిన్నారులు, వృద్ధులు ఎక్కువగా ఉండటంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని నివాసితులు చెబుతున్నారు. అదేవిధంగా వీధి కుక్కలు చెత్తను చెల్లాచెదురు చేస్తుండటంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే చెత్త తొలగించి, నిరంతర శుభ్రత చర్యలు చేపట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. శాశ్వత పరిష్కారం కోసం క్రమబద్ధమైన చెత్త సేకరణ వ్యవస్థ అమలు చేయాలని వారు కోరుతున్నారు.

## కూనంనేని సాంబశివరావుకు సీపీఐ నేతల అభినందనలు


**ఒక సాధారణ ఆటో డ్రైవర్‌ను చైర్మన్‌గా నిలబెట్టిన మహా నాయకుడు కూనం నేని సాంబ శివ రావు**



**అబ్దుల్లాపూర్ మెట్, విశాలభారతి:** కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో సీపీఐ జెండా ఎగురవేసి, ఒక సాధారణ ఆటో డ్రైవర్‌ను చైర్మన్‌గా నిలబెట్టిన రాష్ట్ర పార్టీ కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు కి తెలంగాణ రాష్ట్ర సీపీఐ పార్టీ కౌన్సిల్ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాది రెడ్డి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆందోజ్ రవీంద్ర చారి మాట్లాడుతూ..సీపీఐ పార్టీ ఎప్పుడూ సామాన్య ప్రజల పక్షాన నిలబడింది. కొత్తగూడెం కార్పొరేషన్‌లో ఆటో డ్రైవర్‌ను చైర్మన్‌గా నిలబెట్టడం ద్వారా కార్మిక వర్గాలకు గౌరవం తీసుకొచ్చింది. ఇది కేవలం ఒక ఎన్నికల విజయం మాత్రమే కాదు, సామాన్యుడి ఆత్మగౌరవానికి లభించిన గౌరవం. కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు నాయకత్వం ప్రజల విశ్వాసానికి ప్రతీక. వారి దూరదృష్టి, కట్టుబాటు వల్లే ఈ విజయాన్ని సాధించగలిగాం అని అన్నారు. ప్రజా పోరాటాల ద్వారా ఎదిగిన నాయకత్వమే నిజమైన మార్పును తీసుకురాగలదని, సీపీఐ పార్టీ భవిష్యత్తులో కూడా కార్మికులు, కూలీలు, పేదల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్ మండల సీపీఐ పార్టీ కార్యదర్శి అజ్మీరా హరి సింగ్ నాయక్, మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మండల సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి సన్నిధిలో మధుయాష్కి గౌడ్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు

**టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ కుటుంబ సమేతంగా దర్శనం - ఆలయ కమిటీ ఘన స్వాగతం**



**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ కుటుంబ సమేతంగా కర్మన్‌ఘాట్‌లోని ప్రసిద్ధ కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం ను దర్శించుకున్నారు. ఆలయ ఈవో లావణ్య, చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, ధర్మకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ తరపున మధుయాష్కి గౌడ్ కుటుంబ సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నగౌని రవీందర్ గౌడ్ కూడా పాల్గొన్నారు. మధుయాష్కి గౌడ్ కుటుంబ సభ్యులతో పాటు ఆయన కూడా ఆలయ దర్శనం చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీర్వాదాలు స్వీకరించారు. కార్యక్రమం మొత్తం భక్తిశ్రద్ధల మధ్య కొనసాగింది. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ.. ప్రజల శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధి కోసం దేవుడి ఆశీస్సులు కోరుకున్నట్లు తెలిపారు. సమాజంలో శాంతి, సౌహార్దం నెలకొని ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, ఆలయ కమిటీ ధర్మకర్తలు దుర్గా రెడ్డి, కంచర్ల కవిత, ఎనుముల రవీందర్ రెడ్డి, నరేష్ గుప్తా, తోకటి కిరణ్, దిండు ప్రవీణ్ గౌడ్, బండి గారి శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్, పూల నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, మెగావత్ గణేష్‌నాయక్, నాయకులు దేరంగుల కృష్ణ, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రేణు గౌడ్, గోపాల్ ముదిరాజ్, శ్రీనాథ్, సతీష్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో మొక్కల నాటకం, కేక్ కటింగ్**



**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) జన్మదినం సందర్భంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పెద్ద చెరువు ప్రాంగణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భిక్షపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదినాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు .ఈ సందర్భంగా జక్కిడి రఘు వీర్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కేసీఆర్ ఆలోచనతో అమలు చేసిన మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువుల పునరుద్ధరణ జరిగిందని గుర్తుచేశారు. ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కృషితో సుమారు 8 కోట్ల రూపాయల నిధులతో పెద్ద చెరువు ప్రాంగణం అభివృద్ధి చెందిన విషయం ప్రస్తావించారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి వెంకన్న, సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, కమల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, రవి, సత్యం, పెద్ద చెరువు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, చుట్టుపక్కల కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు, వాకర్స్, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీవాసులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు

**డివిజన్ అధ్యక్షులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో మహా మృత్యుంజయ హోమం**

**విశాలభారతి , అబ్దుల్లాపూర్ మెట్ :** ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్ అధ్యక్షతన అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హయత్ నగర్ పాత శివాలయంలో మహా మృత్యుంజయ హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించి కేసీఆర్ ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు చేశారు. 101 కొబ్బరికాయలతో మొక్కుబడి చెల్లించి, అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ.. కేసీఆర్ అచంచల సంకల్పం, దూరదృష్టి నాయకత్వం వల్లే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించింది. ప్రజల సంక్షేమం కోసం ఆయన అమలు చేసిన పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి. తెలంగాణ సాధనలో ఆయన చేసిన త్యాగాలు మరువలేనివి. కేసీఆర్ మరెన్నో సంవత్సరాలు ప్రజలకు మార్గదర్శకుడిగా నిలవాలని మనసారా కోరుకుంటున్నాం అని తెలిపారు. హయత్ నగర్ డివిజన్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, నక్క రవీందర్ గౌడ్, హయత్ నగర్ మహిళా అధ్యక్షురాలు శివగోని అంజలి గౌడ్, గుడాల మల్లేష్, మాజీ అధ్యక్షుడు గడ్డం బాలు, మాజీ వార్డు సభ్యులు, హయత్ నగర్ ఎస్టీ సెల్ బీఆర్ఎస్ నాయకులు భానోత్ దేవరమ్ నాయక్, మోహన్ నాయక్, ప్రకాష్ నాయక్, శ్రీరాములు నాయక్, శంకర్ నాయక్, నిరంజన్ నాయక్, ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ మాజీ యూత్ అధ్యక్షులు గోరిగ ప్రదీప్ కుమార్ కురుమ, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి అంకిత భావంతో కృషి చేయాలి

**మహిళా సర్పంచుల శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నిజామాబాద్, విశాలభారతి:**




పల్లెల సర్వతోముఖాభివృద్ధికి అంకిత భావంతో కృషి చేస్తూ, మహిళా శక్తి సామర్థ్యాలను చాటాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన మహిళా సర్పంచులకు జిల్లా కేంద్రంలోని న్యాక్ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా సర్పంచుల అధికారాలు, విధులు, బాధ్యతల గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు. ఐదు రోజుల పాటు కొనసాగే శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని రంగాలలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలనే సదుద్దేశ్యంతో స్థానిక సంస్థలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని మహిళా సర్పంచులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని, గ్రామాలలో సమర్థవంతమైన పాలనను అందిస్తూ రిజర్వేషన్లకు సార్ధకత చేకూర్చాలని హితవు పలికారు. గ్రామ పాలనలో కుటుంబ సభ్యుల జోక్యానికి అవకాశం ఇవ్వకుండా, గ్రామ ప్రథమ పౌరులుగా గౌరవాన్ని పెంపొందించుకోవాలని, ఇది భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులకు ఆస్కారం కల్పిస్తుందని అన్నారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ, అందరి సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత సర్పంచులపై ఉందని సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, కస్తుర్బా గాంధీ విద్యాలయాలు, రెసిడెన్షియల్ స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు వంటి వాటిని సందర్శిస్తూ, ఏవైనా లోటుపాట్లు ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి వాటిని సవరించేందుకు కృషి చేయాలన్నారు. గ్రామాల ప్రగతి కోసం సర్పంచ్ లకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. బాల్య వివాహాలు వంటి దురాచారాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ప్రజలతో మమేకమై పారదర్శకంగా పాలన సాగించాలని, గ్రామంలో నెలకొని ఉన్న పరిస్థితులపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకుంటే సమస్యలను పరిష్కరించేందుకు వీలుంటుందని సూచించారు. పన్నులు, ఇతర స్థానిక వనరుల ద్వారా సమకూరే ఆదాయ వనరులపై దృష్టిని కేంద్రీకరించాలని, ఆదాయం సమకూరితే ప్రజోపయోగ పనులను చేపట్టి మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా చూడాలని, వినూత్న ఆలోచనలతో పల్లెల ప్రగతికి పాటుపడుతూ మంచి గుర్తింపు పొందాలని సూచించారు. సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన 10 మంది సర్పంచులను ఉత్తమ సర్పంచులుగా ఎంపిక చేసి సన్మానిస్తామని ప్రకటించారు. అంతేకాకుండా ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన గంగాదేవిపల్లి సందర్శనకు అధ్యయన యాత్ర కోసం పంపిస్తామని అన్నారు. శిక్షణా తరగతులలో చెప్పే ప్రతి అంశాన్ని చక్కగా ఆకళింపు చేసుకుని, గ్రామాలలో సమర్థవంతమైన పాలనను అందిస్తూ ప్రతి ఒక్కరూ ఉత్తమ సర్పంచులుగా గుర్తింపు పొందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి డి.శ్రీనివాస్ రావు, ఏ.ఓ రాజాబాబు, డీ.ఎల్.పీ.ఓలు, ఆయా గ్రామాల మహిళా సర్పంచులు, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు



- **జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**
- **ముఖ్య అతిథులుగా జక్కిడి రఘువీర్ రెడ్డి చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొప్పుల విటల్ రెడ్డి**

**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్:**

భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకుని జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రగతి నగర్ కాలనీ , మన్సూరాబాద్ డివిజన్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు సేవలు అందించారు. అలాగే ఆదర్శ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనానికి ఎయిర్ కండిషన్ కూలర్‌ను అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గంలో 14 సంవత్సరాల పాటు మహోద్యమాన్ని నడిపి దేశంలోని అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు. ప్రజల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చడమే కాకుండా తొలి ముఖ్యమంత్రిగా సుపరిపాలన అందించి తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దిన దార్శనిక నాయకుడు కేసీఆర్ అని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు, కుంటలను పునరుద్ధరించి భూగర్భ జలాల మట్టాన్ని పెంచారని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారని పేర్కొన్నారు. అలాగే భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి పరిశుభ్రమైన తాగునీరు అందించారని, రైతుబంధు, రైతుబీమా వంటి సంక్షేమ పథకాల ద్వారా రైతులకు భరోసా కల్పించిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు. ఈ సందర్భంగా కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లా రెడ్డి, మాజీ అధ్యక్షులు పోచబోయిన జగదీశ్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి వెంకన్న, ఆదర్శ సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, అసోసియేషన్ కార్యవర్గం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**కేశంపేట,విశాలభారతి:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను మండల కేంద్రం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేసీఆర్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా తెచ్చుకున్న రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథాన పయనింపచేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ పీఎసిఎస్ చైర్మన్ గంధ్ర జగదీశ్వర్ గౌడ్, సంగెం సర్పంచ్ వేణుగోపాలచారి, చింతకుంటపల్లి సర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ సర్పంచులు తలసాని వెంకటరెడ్డి, కామ్లేకార్ నవీన్ కుమార్, నాయకులు జమాల్ ఖాన్,బీరప్ప,రాంరెడ్డి,ప్రేమ్ కుమార్ గౌడ్, రామకృష్ణ, బైకని శేఖర్, శ్రీశైలం, లక్ష్మీనారాయణ, నక్క గోపాల్,ప్రవీణ్ రెడ్డి, మురళీమోహన్, నక్కప్రవీణ్,నక్క రాఘవేందర్,నక్క మహేందర్,శరత్ అమరేశ్వర్,రాము,రమేష్,జగన్ రెడ్డి, దన్నెడు శ్రీనివాస్, ప్యారసాని మల్లేష్, ఆంజనేయులు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీలతో ఇబ్బందులు

**అధికారులకు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు**



మణుగూరు, విశాలభారతి: మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కమలాపురం గ్రామస్తులు, రైతులు ఇసుక లారీలతో ఇబ్బందులు పడుతున్నామంటూ మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, తాసిల్దార్ సురేష్ కి మంగళవారం నాడు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నిత్యం కొన్ని వందల లారీలు తమ గ్రామం పక్కనుంచి పోవడంతో పెద్ద ఎత్తున దుమ్ము ఇళ్లపై ఎగసిపడుతూ ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇసుక లారీలు పూర్తిగా తమ పంట పొలాలకు సంబంధించిన రహదారిని వాడుకుంటూ రైతులను ఇబ్బందులు పాలు చేస్తున్నారని కమలాపురం గ్రామస్తులు, రైతులు అధికారులకు తెలియజేశారు. గత నాలుగు సంవత్సరాలుగా తమ పంట పొలాల రహదారిని పూర్తిగా ఇసుక కాంట్రాక్టర్లు తమ ఇసుక లారీలతో రోడ్డు మొత్తాన్ని మూసివేస్తూ కనీసం రైతు పంట పొలం వద్దకు వెళ్లాలంటే భయపడే విధంగా రాత్రి పగలు తేడా లేకుండా నిత్యం లారీలతో రహదారి పూర్తిగా నిండిపోతూ భారీ గుంతలు ఏర్పడడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. పంట పొలాలకు సంబంధించిన రహదారిని పూర్తిగా లారీలు నిలుపుదల చేస్తూ లారీ డ్రైవర్లు క్లీనర్లు మద్యం సేవిస్తూ ఆ మద్యం సీసాలను పంట పొలాలపై పగలగొడుతూ రైతులను ఇబ్బంది చేస్తున్నారని పంట పొలాలకు వెళ్లిన వారికి గాజు పెంకులు కూచుకునే విధంగా ప్రమాదకరంగా ఉన్నాయని ఈ విషయాలను మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి తాసిల్దార్ సురేష్ పరిశీలించి గ్రామస్తులకు గ్రామ రైతులకు తగు న్యాయం చేయాలని అధికారులను కోరారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ కేనైన్ దళాల 25వ బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్



**మొయినాబాద్, విశాలభారతి:** మొయినాబాద్ మండలంలోని సమగ్ర గూఢచారి శిక్షణ అకాడమీలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ కేనైన్ దళాల 25వ బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ కేనైన్ విభాగానికి చెందిన ఈ కార్యక్రమంలో మొత్తం 76 శునకాలు పాల్గొనగా, వారికి శిక్షణ అందించిన 105 మంది శిక్షకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయ్ కుమార్, అదనపు పోలీస్ మహానిర్దేశకులు (గూఢచారి విభాగం), తెలంగాణ రాష్ట్ర పోలీస్ హాజరై పరేడ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేనైన్ దళాలు రాష్ట్ర భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. నేరాల అన్వేషణ, పేలుడు పదార్థాల గుర్తింపు, మాదకద్రవ్యాల నియంత్రణ వంటి పలు రంగాల్లో శునక దళాలు సమర్థవంతంగా సేవలు అందిస్తున్నాయని తెలిపారు. కఠినమైన శిక్షణ పూర్తిచేసుకున్న ఈ 25వ బ్యాచ్ శునకాలను రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు విధుల కోసం పంపించనున్నట్లు వెల్లడించారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన శునకాలు మరియు వారి మార్గదర్శకులకు ఈ సందర్భంగా ప్రశంసలు అందజేశారు. పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, అధికారులు మరియు పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నదానం పుణ్యకార్యం



**సికింద్రాబాద్, విశాలభారతి:** అన్ని దానాల్లోకెల్లా అన్నదానం పుణ్యకార్యమని బిజెపి రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు అమావాస్యను పురస్కరించుకొని వెంకటేశ్వర ఫుడ్ గ్రైన్స్ బాలరాజ్ గుప్త ఆధ్వర్యంలో తార్నాక సెయింట్ ఆన్స్ స్కూల్ లేబర్ అడ్డా వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు దీనికి చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంతోష్, అశోక్, మలికంటి వీరన్న, సంపత్, రాజ్ కుమార్, సాయి, రాజేష్, ఆటో మల్లయ్య, వెంకన్న, రవి తదితరులున్నారు.

## ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌తో కాంగ్రెస్ నేతల భేటీ



**రాజేంద్రనగర్, విశాలభారతి:** నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి 121, 122, 123 డివిజన్ల పరిధిలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి 121, 122, 123 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి గారు కాలనీలు మరియు పాత గ్రామాల పరిధిలో ఉన్న రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజ్ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పెబుల్ సిటీ, పిరంచెరువు, బైరాగిగూడ, గంధం గూడ ప్రాంతాల్లో రోడ్ల పనులను పూర్తిచేయాలని వినతి పత్రం సమర్పించారు. ఇంతకుముందు పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, రాబోయే వేసవికాలంలో ప్రతి డివిజన్‌లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు ఇచ్చి పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే రంజాన్ సందర్భంగా మైనారిటీ సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి మసీదు పరిసరాల్లో రోడ్ల గుంతలను పూడ్చడం, అవసరమైన చోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేయడం, ప్రమాదాలను నివారించేందుకు ప్రధాన మరియు కాలనీ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్ గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**సికింద్రాబాద్, విశాలభారతి :** మై ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇందిరానగర్ కాలనీ, రోడ్ నెంబర్ 5, వారాసిగూడలో అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమము గత కొన్ని నెలలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మై ఫ్రెండ్స్ అసోసియేషన్ నిర్వాహకులు జగన్, సుధీర్, శ్యామ్, మల్లికార్జున్, ఎన్. శ్రీనివాస్, రాజా రావు, కె. శ్రీనివాస్, జి. శ్రీనివాస్ మరియు సారయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆదం సంతోష్ కుమార్ హాజరయ్యారు.

## గురు స్వామి అడుగుజాడల్లో నడుచుకుందాం

**సతీష్ నాయర్ గురుస్వామి రెండో వర్ధంతి వేడుకలు**



**కేశంపేట, విశాలభారతి:** మండల కేంద్రంలో శ్రీ సతీష్ నాయర్ గురుస్వామి ద్వితీయ వర్ధంతి పురస్కరించుకొని మంగళవారం మండల అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఆయన పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సేవా సమితి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, గురు స్వాములు ప్రభాకర్ రెడ్డి, జాంగిర్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ ,పాండు, జగదీశ్వర్ రెడ్డి,యుగేందర్, గోపాల్, పాండు, నక్క మహేష్,మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,రమణ,రాజు, యాదగిరి, చింటూ, భక్తులు గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# గగన్ పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, విశాలభారతి:** రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్‌గౌడ్ గారు గగన్ పహాడ్ దర్గాలో అత్యంత వైభవంగా జరుగుతున్న హజరత్ బాబా ఫరీదుద్దీన్ (రహ్మతుల్లా అలైహి) గారి వార్షిక ఉర్సు షరీఫ్ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఫిబ్రవరి 16 మరియు 17 తేదీలలో నిర్వహించిన ఈ ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే గారు దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దర్గా ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీకలని, నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని బాబా వారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు మరియు స్థానిక నాయకులు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం దర్గా కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సరికొండ వెంకటేశ్, రాజు, సన్నావుల వికలాంగుల సమస్యల సంఘం అధ్యక్షులు మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం.. కమనీయం

**కన్నుల పండువగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణం**



**కేశంపేట, విశాలభారతి:** కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామ శివారులో వెలసిన మాలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం పార్వతి పరమేశ్వరుల కళ్యాణం కన్నుల పండుగ సాగింది.ఆలయ మండపంలో పార్వతీ, పరమేశ్వరులను పట్టువస్త్రాలు ,ముత్యాలు, వివిధ రకాల పూల మాలలతో దివ్యమనోహరంగా అలంకరించి ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. పండితుల వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల మధ్య కళ్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కళ్యాణంలో ఎదిరె మల్లేష్, ఎదిరె శ్రీశైలం, ఎదిరె కృష్ణ, ఎదిరె మహేష్,మోటె మహిపాల్, భైరమోని గోపాల కృష్ణ దంపతులు పాల్గొని కళ్యాణం జరిపించారు.కళ్యాణం వీక్షించేందుకు వచ్చిన భక్తులకు తాళ్ల భాగ్యలక్ష్మి శ్రీధర్ గౌడ్ దంపతులు అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎదిరె మల్లేష్, మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గండ్ర జగదీశ్వర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ డైరెక్టర్ కర్ణాకర్,సర్పంచ్ లు బుడ్డోళ్ల రాజు, భాస్కర్ గౌడ్, కొట్టం నరేందర్ రెడ్డి, ఎదిరె నాగేశ్వర్, నాయకులు బీస కర్ణాకర్ రెడ్డి, గిరియాదవ్, రావుల పెంటయ్య, కోడూరు రాములు, కోడూరు నరసింహ, భీమయ్య, తైద పర్వతాలు పంది లింగం, గ్యార సురేష్, హరీశ్వర్ రెడ్డి, రాణి, సీమల శ్రీనివాస్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హయత్‌నగర్‌లో అభివృద్ధి వేగ

**సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజ్ పనులను సమీక్షించిన తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**



**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** హయత్ నగర్ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. లక్ష్మి ప్రియా కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు, ముదిరాజ్ కాలనీలో భూగర్భ డ్రైనేజ్ పనులను స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. మొదట లక్ష్మి ప్రియా కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనుల పురోగతి, నాణ్యతపై అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పనులు నిర్దిష్ట గడువులో పూర్తి చేసి కాలనీవాసులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తలెత్తకుండా సాంకేతిక ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ముదిరాజ్ కాలనీలో కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజ్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ, వేగవంతంగా పూర్తి చేసి కాలనీలో పరిశుభ్రమైన వాతావరణం నెలకొనేలా చూడాలని సూచించారు. భూగర్భ డ్రైనేజ్ పూర్తయిన తర్వాత నీటి నిల్వ, మురుగు సమస్యలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ.. కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని, సౌకర్యవంతమైన రహదారులు, సమగ్ర డ్రైనేజ్ వ్యవస్థతో కాలనీల రూపురేఖలు మారుతాయని అన్నారు. అభివృద్ధి పనులపై కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి కృషి చేస్తున్నందుకు కళ్లెం నవజీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు సురేష్ రెడ్డి, స్థానికులు శ్రీధర్, నరేష్, మధు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గౌతమ బుద్ధుని ఆశయ సాధనకు కృషి చేయాలి

**ప్రముఖ బాలీవుడ్ నటుడు గగన్ మాలిక్**



**కూకట్ పల్లి విశాలభారతి:** బౌద్ధమతంలో నైతిక జీవనానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సిన ఐదు ప్రాథమిక సూత్రాలు హింస, దొంగతనం,అబద్ధాలు,కామ వికారం, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ శాంతియుత సమానత్వంతో కూడిన జీవనం సాగించాలని ప్రముఖ బాలీవుడ్ నటుడు బుద్ధిష్ట్ గగన్ మాలిక్ తెలిపారు. బుద్ధ దమ్మ యాత్ర మూడవ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా కర్ణాటక నుండి హైదరాబాద్ బుద్ధ భవన్ వరకు 80 మంది బుద్ధిష్టులు,బుద్ధ బిక్షులు 450 కిలోమీటర్ల పాదయాత్రను తొమ్మిది నెంబర్ జాతీయ రహదారి మీదుగా ర్యాలీ నిర్వహించారు. 450 కిలోమీటర్లు ఈ పాద యాత్రలో భాగంగా బుద్ధిష్టులు హైదర్ నగర్ గ్రామానికి చేరుకోవడంతో హైదర్ నగర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వారికి ఘనంగా పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బుద్ధిష్టులు ప్రముఖ బాలీవుడ్ నటుడు గగన్ మాలిక్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుద్ధిష్టులు, గగన్ మాలిక్ లు మాట్లాడుతూ బుద్ధుని యొక్క సూక్తులను బుద్ధుని యొక్క ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో హైదర్ నగర్ డాక్టర్.అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు టిడిపి, సాద మహేష్, గౌరవ సభ్యులు ఐడిపిఎల్ నరసింహ, సాద బాలయ్య,సాద కృష్ణ,సాద రమేష్,సాద చిన్న మహేష్, సాద దానయ్య,సాద రాజు, సాద విజయ్, సాద ఆంజనేయులు, సాద వెంకటేష్,యేసు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో కాలనీకి ఆర్టీసీ బస్సులు

**మంత్రి పొన్నం ప్రభాకర్ కు టీఎన్జీవో కేంద్ర సంఘం కృతజ్ఞతలు**




**విశాలభారతి, హైదరాబాద్:** గచ్చిబౌలిలోని టీఎన్జీవో కాలనీ నివాసితుల రవాణా సౌకర్యార్థం టీజీఎస్ఆర్టీసీ బస్సులు నడపాలని కోరుతూ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మరియు హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కు టీఎన్జీవో కేంద్ర సంఘం విజ్ఞాపన పత్రం అందజేసింది. దీనిపై మంత్రి తక్షణమే స్పందించి, కాలనీకి బస్సు సర్వీసులు నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీని ఆదేశించారు. ఉద్యోగుల విన్నపానికి సానుకూలంగా స్పందించి, వెంటనే ఆదేశాలు జారీ చేసిన మంత్రికి టీఎన్జీవో కేంద్ర సంఘం పక్షాన అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేనీ, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్ మరియు సిటీ అధ్యక్షులు శ్రీకాంత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాలనీ వాసుల చిరకాల రవాణా సమస్యను పరిష్కరించే దిశగా మంత్రి తీసుకున్న ఈ వేగవంతమైన నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ చౌరస్తా పత్రిక పై అక్రమ కేసులు






- తన అక్కసును వెళ్లగక్కిన సర్పంచ్
- ప్రభుత్వ పాఠశాలలో చెట్ల నరికివేత పై వార్త కథనం
- ఆక్రోశంతో గ్రామ సర్పంచ్ తెలంగాణ చౌరస్తా పత్రిక పై అక్రమ కేసు
- ప్రశ్నించే గొంతుకలను అణిచివేసే కుట్రలు
- తెలంగాణ చౌరస్తా పై ఎన్ని కేసులు పెట్టిన ఎదుర్కొంటాం
- తెలంగాణ చౌరస్తా పత్రిక యాజమాన్యం వెల్లడి

**నూతనకల్, విశాలభారతి:**

పర్యావరణానికి హానిని తలపెట్టే విధంగా,చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ పాఠశాలలో చెట్లను నరికివేత చేయడం జరిగింది.ప్రభుత్వ ఓ వైపు హరిత హారం అంటూ ఆకుపచ్చని తెలంగాణ చేయాలని,చెట్లను రక్షించే చర్యలు చేపడితే అందుకు విరుద్ధంగా ప్రభుత్వ పాఠశాలలో చెట్లను నరికివేత చేయడం పై 'తెలంగాణ చౌరస్తా' లో...'పర్యావరణానికి తూట్లు పొడిచిన ప్రభుత్వ పాఠశాల' అను శీర్షికతో వార్త కథనం ప్రచురితమైంది.దీంతో గ్రామ సర్పంచ్ తన అక్కసును వెళ్లగక్కారు. ప్రభుత్వ పాఠశాలలో చెట్ల నరికివేత వెనుక పాఠశాల యాజమాన్యం,ప్రధానంగా గ్రామ సర్పంచ్ ప్రోద్బలం ఉండడంతో వార్తను ప్రధాన అంశంగా చేర్చి ప్రచురణ చేయడం జరిగింది.పక్క ఆధారాలతో కూడిన సమాచారాన్ని సేకరించి, పర్యావరణాన్ని రక్షించే విధంగా,ప్రశ్నించే గొంతుకగా తెలంగాణ చౌరస్తా దినపత్రిక తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించింది. తెలంగాణ వాటర్, లాండ్ అండ్ ట్రీస్ యాక్ట్ ప్రకారం (2002 )చట్టానికి విరుద్ధంగా,అటవీ శాఖ అనుమతులు లేకుండా,ఏ అధికారిని సంప్రదించకుండా తమ ఇష్టానుసారంగా పాఠశాల యాజమాన్యం చెట్లను నరకడం నేరంగా పరిగణిస్తారు.అలాంటిది ఒక ప్రభుత్వ పాఠశాలలో చెట్లను నరకడం పై స్పందిస్తూ తెలంగాణ చౌరస్తా పత్రిక తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ, సామాజిక బాధ్యతను చాటింది.పాఠశాల యాజమాన్యం పై, గ్రామ సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని స్థానికులు, గ్రామ ప్రజలు కూడా కలెక్టర్ ను కోరారు.దీంతో తెలంగాణ చౌరస్తా పత్రిక పై గ్రామ సర్పంచ్ ఆక్రోశంతో అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు గురిచేసే ప్రయత్నాలు చేస్తున్నారు. అక్రమ కేసులు ఎన్ని పెట్టిన తమ తమ సామాజిక బాధ్యతను నిర్వర్తిచామని, ప్రశ్నించే గొంతుకలను అణిచివేసే కుట్రలు జరుగుతున్నాయని, ఇలాంటివి ఎన్నైనా మీము ఎదుర్కొంటామని తెలంగాణ చౌరస్తా దినపత్రిక యాజమాన్యం తెలిపింది.

# ఎండాకాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు



**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కీలక ఆదేశాలు**

**మణుగూరు, విశాలభారతి:**

రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పినపాక నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజాభవనలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ , మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సంబంధిత మండలాల ఎంపీడీవోలు, ఈఈలు, డీఈలు, ఏఈలు మరియు మున్సిపాలిటీ కమిషనర్ పాల్గొన్నారు. పినపాక నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో వేసవికాలంలో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర నీటి సరఫరా ప్రణాళిక, పైప్‌లైన్ల ద్వారా సరఫరాతో పాటు అవసరమైతే వాటర్ ట్యాంకర్లు, గ్రామీణ ప్రాంతాల్లో హ్యాండ్‌పంపుల ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఈ ఎండాకాలంలో ఎటువంటి నీటి ప్రభావం ప్రజలపై పడకూడదు అని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యల తక్షణ పరిష్కారం, పైప్‌లైన్ లీకేజీలు, మోటార్ల లోపాలు, ఓవర్ హెడ్ ట్యాంకుల మరమ్మతులు, వాల్వుల సమస్యలు, పనిచేయని బోర్ పంపులు, హ్యాండ్‌పంపుల దెబ్బతినడం వంటి అంశాలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. నిధుల భరోసా మరమ్మత్తులు అవసరమైన ప్రాంతాల వివరాలు ఇవ్వండి. అవసరమైన నిధులు తెప్పించే బాధ్యత నాది. ప్రజలకు మంచి నీరు అందించడం అధికారుల బాధ్యత అని తెలిపారు. నిధుల కొరత పేరుతో పనులు ఆగిపోకూడదని హెచ్చరించారు.నెలవారీ మెయింటెనెన్స్ పద్ధతి, నీటి ట్యాంకులు, బోర్లు, మినీ వాటర్ సప్లై స్కీమ్స్, మిషన్ భగీరథ పైప్‌లైన్లను ప్రతి నెలా సాంకేతికంగా తనిఖీ చేసి మెయింటెనెన్స్ రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. వచ్చే మూడు , నాలుగు నెలలు అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి సమస్యలకు వెంటనే స్పందించాలని ఆదేశించారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు. శాఖల సమన్వయం అవసరం ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ మరియు మున్సిపాలిటీ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు నిరంతరాయంగా మంచినీటి సరఫరా అందించాలన్నారు. ప్రజల దాహార్తిని తీర్చడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం. వేసవిలో నీటి సమస్య రాకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యం. ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం" అని పేర్కొన్నారు. ప్రజాభవన్ క్యాంపు కార్యాలయం నుండి స్పష్టమైన కార్యాచరణతో అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా సమగ్ర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఈఈ తిరుమలేష్, నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపీడీవోలు & ఎంపిఓలు మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్, డీఈలు, ఏఈలు & ఇంజినీరింగ్ సిబ్బంది, మండల స్థాయి పరిపాలనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగుంపులో తీరిన కరెంటు కష్టాలు



**3,50,000 అంచనా వేయంతో 24 గంటల కరెంట్ టౌన్ ఫీల్డర్ కు మార్చిన విద్యుత్ శాఖ అధికారులు**

**కరకగూడెం. విశాలభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం, జానంపేట గ్రామపంచాయతీ పరిధిలోగల కొత్తగుంపు గ్రామంలో నివాసం ఉంటున్న ప్రజలు విద్యుత్ అంతరాయంతో అన్నాఇక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మంగళవారం విద్యుత్ శాఖ డి.ఇ జీవన్ కుమార్, ఏ ఈ వేణుగోపాల్ జానంపేట 24 గంటల విద్యుత్తును అందే విధంగా జానంపేట సర్పంచ్ పూనెం ఉమామహేశ్వరి, ఉప సర్పంచ్ దాట్ల రాజేష్ ఆధ్వర్యంలో విద్యుత్ కనెక్షన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఈ జీవన్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టినటువంటి విద్యుత్ సమస్యలపై అధికారులు వచ్చి ప్రజల సమస్యను తెల్చుకొని తగిన పరిష్కారం లభించే విధంగా ప్రజా బాట, పొలం బాట కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రైతులు విద్యుత్ సమస్యలు ఉంటే నేరుగా విద్యుత్ శాఖ అధికారుల సంప్రదించాలి కానీ, వారి సొంత ప్రయత్నాలతో విద్యుత్ జోలికి వెళ్ళొద్దని అన్నారు. వ్యవసాయ మోటర్లు వినియోగిస్తున్నటువంటి ప్రజలు ప్లాస్టిక్ సంబంధించిన స్టార్టర్లు, బాక్స్ ను ఉపయోగించాలి తెలిపారు. కొత్తగుంట గ్రామంలో సుమారు మూడు లక్షల 50 వేల రూపాయలతో పినపాక ఏ ఈ వేణుగోపాలరావు 24 గంటల విద్యుత్ అందించడంలో దగ్గరుండి విద్యుత్ పనులు జరిగే విధంగా చూసిన ఏ ఈ వేణుగోపాలన అభినందించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ వీరారెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ అహ్మద్, ఏ.ఎల్.ఎం. మురళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరం వెంకటేశ్వరరావు, ఆవుల సునీల్, జరుపుల రాము, విజయ క్రాంతి రిపోర్టర్ అత్తి లక్ష్మీనారాయణ, జానంపేట వార్డు సభ్యులు పాటిబండ్ల సత్యనారాయణ, పోలిశెట్టి హరీష్, పొనుగోటి చందర్ రావు, గ్రామస్తులు తాతనేని సుబ్బారావు, బద్దల మాధవరావు, చలసాని మొగిలయ్య, కందుల జయరాజు, అన్నం అనిల్, బాలకృష్ణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# హామీలను నెరవేరుస్తున్న సర్పంచ్ పోలేబోయిన సుజాత



**విశాలభారతి, కరకగూడెం:** కరకగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా మోతే గ్రామంలోని, ముత్యాలమ్మ గుడి ఆవరణలో భక్తుల సౌకర్యార్థం, మరియు ప్రజల మంచి నీటి అవసరాల నిమిత్తం హ్యాండ్ బోర్ అవసరం ఉందని సర్పంచ్ దృష్టి కి తీసుకొని రాగా స్పందించి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు ఎంపీడీవో మరియు ఎంపీఓ తో మాట్లాడి వారి సహకారంతో ఎంపీపీ నిధులలో మంజూరు చేయించి ఈ రోజు అనగాన పూజ కార్యక్రమం నిర్వహించి నూతన బోర్ పనులను ప్రారంభించిన సర్పంచ్ పోలేబోయిన సుజాత ,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ , మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,శ్రీ ముత్యాలమ్మ తల్లి గుడి వద్దకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారి సౌకర్యార్థం కోసం అలాగే గ్రామ ప్రజలకు కూడా త్రాగునీటికి ఈ బోర్ ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ అక్కిరెడ్డి నిర్మల , సిపిఎం మండల కార్యదర్శి కొమరం కాంతారావు ,ఎల్లి సోమిరెడ్డి , బుడగం వెంకన్న , అక్కిరెడ్డి మల్లారెడ్డి , వాసిరెడ్డి రాజేందర్ , మోతే గ్రామస్థులు, పెద్దలు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణం చేపట్టేంతవరకు ఇసుక లారీలు ఆపాలి

**అఖిలపక్షం ఆధ్వర్యంలో బంద్ మహాధర్నా**




**విశాలభారతి, దుమ్మగుడెం:** అయ్యా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇసుక ర్యాంప్ ల కారణం ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది మంచిది కానీ ఇసుక ర్యాంపుల లారీల కారణంగా భద్రాచలం దుమ్ముగూడెం చర్ల వెంకటాపురం వాజేడు ప్రధాన రహదారి రోడ్డు మొత్తం ధ్వంసం అయ్యి గత ఆరు నెలల నుండి ప్రజలు తీవ్ర అవస్థలకు గురిఅవుతున్నారు ఇసుక లారీల కారణం ప్రమాదాలు జరిగి దాదాపు 40మంది యువకులు మహిళలు ప్రాణాలు కోల్పోయారు దుమ్ముదూలితో ప్రజలు మొత్తం అనారోగ్యంపాలు అవుతున్నారు తక్షణమే రోడ్లు నిర్మాణం చేపట్టెంతవరకు ఇసుక లారీలు ఆపాలని ఈరోజు దుమ్ముగూడెం మండలంలో ఆదివాసీ సంఘాల నాయకుల వామపక్ష పార్టీల నాయకులు ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆధ్వర్యంలో దీక్ష ప్రారంభించారు

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ పాల్గొని మాట్లాడుతూ చర్ల మండలంలో గత ఆరు నెలల నుండి 12 ఇసుక ర్యాంపులకు అడ్డగోలుగా కాంగ్రెస్ ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది ఒక్కొక్క ఇసుక ర్యాంపుకు దాదాపు 1000 లారీలు తిరుగుతున్నాయి మొత్తం 12 వేల లారీలు రాత్రి పగలు తేడా లేకుండా అడ్డగోలుగా తిరుగుతున్నాయి.ఈ ఇసుక ర్యాంపుల కారణంగా చర్ల మండలం దుమ్ముగూడెం మండలం ప్రధాన రహదారి మొత్తం ధ్వంసం అయ్యి దుమ్ముదూళితో ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారు. మద్యం మత్తులో లారీ డ్రైవర్లు ఒకలారీ ఇంకొక లారిని క్రాసింగ్ చేస్తున్న కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాలను డీ కోని ప్రాణాలు కోల్పోతున్నారని వారు అన్నారు.దీని కారణంగా ఈరోజు దుమ్ముగూడెంలో ఉన్న యువకులు ఆదివాసీ సంఘాల నాయకులు వామపక్ష పార్టీల నాయకులు ప్రతిపక్ష పార్టీ నాయకులు బంద్ కి పిలుపు నివ్వడం జరిగింది దీనిలో భాగంగా ఉద్యమం 9,గంటల నుండి మధ్యాహ్నం వంటిగంట వరకు ఈరోజు దుమ్ముగూడెం సెంటర్ లో టెంట్ వేసుకొని దీక్ష నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా దుమ్ముగూడెం మండలం ఏం ఆర్ ఓ అశోక్ కుమార్ భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ తో మాట్లాడి 10రోజులలో రోడ్లు నిర్మాణం చేపిస్తాం అని ఆమి ఇచ్చిన కారణంగా దీక్ష విరామించుకోవడం జరిగింది రోడ్లు నిర్మాణం చేపట్టకుండా లారీలు నడిపితే ప్రజల నైక్ చేసుకొని ఉద్యమాలను ఉదృతం చేస్తామని ప్రతిపక్ష వామపక్ష ఆదివాసి సంఘాలు గా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో యువకులు ఆదివాసి సంఘాల నాయకులు వామపక్ష పార్టీ నాయకులు ప్రతిపక్ష పార్టీ నాయకులు కిరాణా షాపులు ఇతర దుకాణాల మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ క్రీడాకారులకు బహుమతుల ప్రధానం

**హైదరాబాద్, విశాలభారతి:** టీఎన్జీవోస్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో గత డిసెంబర్ 2025లో నిర్వహించిన 12వ క్రీడా ఉత్సవాల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం నేడు ఘనంగా జరిగింది. హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ వేడుకకు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్, కార్యదర్శి కురాడి శ్రీనివాస్.. రాష్ట్ర కమిటీ సూచనల మేరకు, హైదరాబాద్ జిల్లా మరియు సిటీ కార్యాలయాల నూతన భవన నిర్మాణానికి 1000 గజాల స్థలం కేటాయించాలని మంత్రిని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, ప్రభుత్వ పరంగా త్వరలోనే స్థల కేటాయింపు జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్), కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్, కోశాధికారి సత్యనారాయణ గౌడ్, సిటీ అధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి, నజీర్ పాషా, గోవర్ధన్ రెడ్డి, ప్రచార కార్యదర్శి శైలజ మరియు హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల ప్రతినిధులు ఈ వేడుకలో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.





# బంగారి గూడెం భారత్ పెట్రోల్ బంక్‌లో భారీ మోసం

## "జీరో చూసుకోండి" అంటూ మోసం వాహనదారుల ఆగ్రహం

పెద్ద తండా బంగారి గూడెం సమీపంలోని పెట్రోల్ బంక్‌లో ఫీడింగ్‌లో పరిమాణం చూపించి, వాస్తవానికి సరైన పెట్రోలు ఇవ్వడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రైతులు, దూరప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు ఈ మోసాలకు గురవుతున్నారని తెలిపారు. అడిగిన వారిపై యాజమాన్యం దౌర్జన్యంగా ప్రవర్తిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ఎన్ని రోజులుగా ఈ దందా సాగుతోంది? ఇంకెన్ని రోజులు ఇలా మోసం చేస్తారు?" అని ప్రశ్నిస్తున్నారు.

- ఎస్ఎమ్ఆర్ ఫెల్లింగ్ స్టేషన్ పెద్ద తండా బంక్‌లో దారుణం
- "జీరో చూసుకోండి" అంటూ వాహనదారుల నుంచి దందా?
- పెట్రోలు లేకుండానే బిల్లు పూర్తి... యాజమాన్యంపై తీవ్ర ఆరోపణలు
- విజువల్స్ తీసిన రిపోర్టర్‌పై బెదిరింపులు..మీడియాపై దౌర్జన్యం
- దర్యాప్తు చేసి బంక్ సీజ్ చేయాలంటూ స్థానికుల హెచ్చరికలు





**మహబూబాబాద్, విశాలభారతి:**

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం పెద్దతండ బంగారు గూడెం మధ్యలో ఉన్న భారత్ పెట్రోల్ బంక్ కు చెందిన పెట్రోల్ బంక్‌లో వినియోగదారులను మోసం చేస్తున్నారనే ఆరోపణలు మహబూబాబాద్ జిల్లా కురవి మండలం పెద్ద తండా బంగారి గూడెం సమీపంలో తీవ్ర చర్చకు దారితీశాయి. బయ్యారం నుంచి మహబూబాబాద్ వెళ్తున్న పురోహితులు సుదర్శన చార్యులు పెట్రోలు నింపించుకున్న కొద్దిసేపటికే వాహనం నిలిచిపోవడంతో ట్యాంక్‌లో పెట్రోలు లేకపోవడం గమనించామని తెలిపారు. "జీరో చూసుకోండి" అంటూ యంత్రం చూపించి, వాస్తవానికి పెట్రోలు ఇవ్వలేదని ఆరోపించారు. ఇదే విధంగా మరికొందరు వాహనదారులు కూడా మోసపోయామని చెబుతున్నారు. వెంటనే దర్యాప్తు చేసి బంక్‌ను సీజ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**విజువల్స్ తీసిన రిపోర్టర్‌పై బెదిరింపులు..**

ఘటనపై ఆధారాలు సేకరించేందుకు విజువల్స్ తీసిన రిపోర్టర్‌కు బంక్ మేనేజర్ ఫోన్ చేసి అనుచితంగా మాట్లాడినట్టు సమాచారం. "నువ్వు రిపోర్టర్‌వే కాదు... ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో" అంటూ అవమానకరంగా మాట్లాడినట్టు తెలిసింది. ఈ వ్యవహారం పాత్రికేయ వర్గాల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే మీడియాపై ఇలాంటి ప్రవర్తన సరైంది కాదని స్థానికులు పేర్కొన్నారు.

**దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్.**

మోసాలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే బంక్‌ను తాత్కాలికంగా మూసివేసి తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు. లేనిపక్షంలో బంక్ ఎదుట రాస్తారోకోలు, ధర్నాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు. అమాయక ప్రజల డబ్బుతో ఆటలాడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని అభిప్రాయపడుతున్నారు.

**ప్రజల నమ్మకానికి భంగం..**
**అధికారుల స్పందనపై దృష్టి**

పెట్రోల్ బంక్‌లపై ప్రజలు ఉంచే నమ్మకాన్ని దెబ్బతీసే విధంగా ఈ ఆరోపణలు ఉన్నాయి. ప్రతి రోజు వందలాది వాహనాలు ఈ బంక్‌ను ఆశ్రయిస్తుండగా, ఇలాంటి మోసాలు జరిగితే సామాన్య ప్రజలే నష్టపోతారని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.






# అవకాశాల్ని సృష్టించుకున్నా!

కెరీర్ తొలినాళ్లలో అవకాశాల కోసం ఎంతో శ్రమించానని, దర్శకుల దగ్గరకు వెళ్లి తనకు సూటయ్యే పాత్ర ఉంటే ఇవ్వమని అడిగిన సందర్భాలెన్నో ఉన్నాయని గుర్తు చేసుకుంది అగ్ర కథానాయిక మృణాల్ ఠాకూర్. ప్రస్తుతం ఈ భామ దక్షిణాదితో పాటు హిందీలో కూడా సత్తా చాటుతున్నది. 2019లో 'సూపర్30'తో హిందీలో కథానాయికగా అరంగేట్రం చేసిన ఈ సొగసరి ప్రస్తుతం బాలీవుడ్‌లో మంచి బ్రేక్ కోసం ఎదురుచూస్తున్నది. ఈ సందర్భంగా ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో కెరీర్ తొలినాటి రోజుల్ని గుర్తు చేసుకుంది మృణాల్ ఠాకూర్. 'అవకాశాలు నా దగ్గరకు ఎప్పుడూ రాలేదు. వాటిని నేను సృష్టించుకున్నాను. దర్శకుల దగ్గరకు నేరుగా వెళ్లి మంచి పాత్ర కోసం అభ్యర్థించిన రోజులున్నాయి. నటనంటే అమితమైన ప్రేమ కాబట్టి ఎలాంటి సంకోచం లేకుండా అవకాశాల కోసం అడిగేదాన్ని' అని మృణాల్ ఠాకూర్ చెప్పుకొచ్చింది. శ్రీదేవి నటించిన 'మామ్' సినిమా తనను ఎంతగానో ఆకట్టుకుందని, దర్శకుడు రవి ఉద్యవార్‌ని కలిసి అలాంటి సీరియస్ కథ ఉంటే తనను పరిగణనలోకి తీసుకోమని కోరానని మృణాల్ తెలిపింది. ప్రస్తుతం ఆయన దర్శకత్వంలో హిందీలో 'దో దివానే సెహర్ మే' అనే చిత్రంలో నటించడం సంతోషంగా ఉందని చెప్పింది. అడివి శేష్‌తో మృణాల్ నటించిన 'డెకాయిట్' సినిమా పానిండియా స్థాయిలో త్వరలోనే విడుదల కానుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.